జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 314 విశాఖపట్నం | మంగళవారం 11 జూలై 2023 | 8 పేజీలు | వెల : 5.00

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

# రూ.872కోట్ల పనులకు శంకుస్థాపన..

## కడప జిల్లాలో ముగిసిన సీఎం జగన్ పర్యటన..



కడప: వైఎస్ఆర్ కడప జిల్లాలో మూడు రోజులుగా కొనసాగుతున్న సీఎం జగన్ పర్యటన ముగిసింది. మూడో రోజు సైతం.. వరుస కార్యక్రమాలతో బిజీబిజీగా గడిపారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి. ఈ సందర్భంగా వైఎస్ఆర్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన సీఎం.. పలు ప్రారంభోత్సవాల్లోనూ పాల్గొన్నారు. సొంత ఇలాఖాలో మొత్తం 872 కోట్ల రూపాయల విలువైన పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కడప పట్టణంలో కొత్తగా నిర్మించిన రాజీవ్ పార్క్, రాజీవ్ మార్గ్‌లను ప్రారంభించారు. దశాబ్దాలుగా కడప ప్రజలు తమ కుటుంబానికి అండగా నిలిచారన్నారు. వైసీపీకి కంచుకోటగా ఉన్న కడపను మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు సీఎం. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. కడప కొప్పర్తి ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌లో ఏర్పాటు చేసిన అల్‌డిక్సాన్ యూనిట్‌ను సీఎం జగన్ ప్రారంభించారు. ఈ కంపెనీలో మొబైల్స్, ల్యాప్‌టాప్స్, ట్యాబ్లెట్స్, సెక్యూరిటీ పరికరాలు, కెమెరాలు తయారవుతాయి. ఈ యూనిట్ ద్వారా మూడువేల మందికి ఉపాధి లభించనుంది. కొప్పర్తి పారిశ్రామికవాడలో నెలకొల్పనున్న మరిన్ని పారిశ్రామిక సంస్థల నిర్మాణానికి కూడా జగన్ శంకుస్థాపన చేశారు.

## విశాఖ పోర్టు మరో రికార్డు

### ఒక రోజులో ఒక షిప్పు ద్వారా అత్యధిక కంటైనర్ల హ్యాండ్లింగ్



గ్రేటర్ విశాఖ : విశాఖపట్నం పోర్టు అథారిటీ మరో అరుదైన ఘనత సాధించింది. ఒక షిప్పు ద్వారా ఒక రోజులో అత్యధిక కంటైనర్లను హ్యాండిల్ చేసిన రికార్డును సొంతం చేసుకుంది. 2021 డిసెంబర్‌లో విశాఖపట్నం పోర్టు పరిధిలోని కంటైనర్ టెర్మినల్‌లో ఒక నౌక నుంచి 3921 టిఇయుల కంటైనర్లను హ్యాండిల్ చేసి ఒక రోజు అత్యధిక కంటైనర్లను హ్యాండిల్ చేసిన ఘనతను ఈ పోర్టు సొంతం చేసుకుంది. ఎంవిఎంఎస్‌సి అల్డి 111 నౌక ద్వారా పోర్టు ఈ కంటైనర్లను హ్యాండిల్ చేసింది. తాజాగా ఈ నెల ఎనిమిదిన ఒక షిప్పు ద్వారా 4035 టిఇయుల కంటైనర్లను హ్యాండిల్ చేసి పాత రికార్డును తిరగరాసింది. ఎంఎస్‌సి గైడ 111 నౌక ద్వారా ఈ కంటైనర్లను హ్యాండిల్ చేసింది. ఈ ఘనతను సాధించిన టెర్మినల్ ఆపరేటర్, సిబ్బందిని పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం అంగముత్తు అభినందించారు.

# బందరు పోర్టు పనులు పరుగులు



అమరావతి,: మచిలీపట్నం పోర్ట్ నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి. నార్త్ బ్రేక్ వాటర్ వాల్ సౌత్ బ్రేక్ వాటర్ వాల్స్ ఒకవక్క సముద్రంలోనికి చొచ్చుకొని పోతుంటే మరోవైపు బెర్త్ ల నిర్మాణం. భూ బరువును పరీక్షించే పైలింగ్ టెస్టులు చురుగ్గా సాగుతున్నాయి. మచిలీపట్నం పోర్టు నిర్మాణ ప్రక్రియ నిర్ణీత గడువు 30 నెలలు కాగా, నిర్దేశిత గడువుకు ముందే 4 బెర్తుల నిర్మాణం పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్పీడ్ పెంచింది. ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మచిలీపట్నం పోర్టు పనులకు మే 22వ తేదీన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. మెఘా ఇంజనీరింగ్ వర్క్స్‌కు నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. జూన్ నెల ఎనిమిదో తేదీన నార్త్ బ్రేక్ వాటర్ పనులకు భూమి పూజ నిర్వహించగా ఇప్పటి వరకు సముద్రంలో సుమారు 150 మీటర్ల దూరం కొండ రాళ్లు పరుచుకుంటూ పనులు ముందుకు సాగాయి. బల్క్ కార్గో స్టోర్ చేయాలంటే బెర్తులు నిర్మాణం చేసే ప్రాంతంలో నేలను పటిష్టం చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. బెర్తుల వద్ద బొగ్గు, ఇనుప ఖనిజం పెద్ద స్థాయిలో నిల్వ చేస్తారు. ఆ బరువును తట్టుకునేందుకు పైలింగ్ టెస్ట్, సాయిల్ టెస్ట్ పనులు చేస్తున్నారు. ఈ పనులు పూర్తయిన తర్వాత బెర్తలను డిజైన్ చేసి సముద్రంలో పూడిక తీత పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఫోర్ బ్యాక్ వాటర్ పనులలో మరొక లేయర్ పరచనున్నారు. సౌత్ బ్రేక్ వాటర్, నార్త్ బ్రేక్ వాటర్ నిర్మాణం చివరి దశకు చేరిన తర్వాత ఆరు నెలల పాటు సముద్రంలో ఆ నిర్మాణం సెటిల్మెంట్ దశ కోసం వేచి చూడాల్సి ఉంటుందని ఆ తర్వాత మరో లేయర్ ను పరుచుతామని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

**ఫ్లాష్‌బ్యాక్**

బందరు ఓడరేవుని 400 ఏళ్ళక్రితం డచ్చివారు అభివృద్ధి చేశారు. ఈ రేవు నుంచే వారి హయాంలో ఎగుమతి దిగుమతులు జరిగేవి. డచ్చివారు దేశంనుంచి వెళ్ళిపోయాక కూడా ఓడరేవు కార్యకలాపాలు దశాబ్దాల తరబడి సాగాయి. ప్రభుత్వం పట్టించుకోకపోవడంవల్లా, ఆధునిక యంత్ర సదుపాయాలు లేకపోవడం వల్ల అక్కడ కార్యకలాపాలు 40 ఏళ్ళక్రితమే పూర్తిగా స్తంభించిపోయాయి. బందరు పోర్టుని పునరుద్ధరించాలని కృష్ణాజిల్లా వాసులు దశాబ్దాలుగా డిమాండ్ చేస్తున్నారు. 2008 ఏప్రిల్ 23న నాటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పోర్టు పనులకు శంకుస్థాపన చేశారు. 2009లో ఆయన మరణించడంతో పోర్టు పనులకు గ్రహణం పట్టింది. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ 15 నెలల తరువాత ఆగస్టు 31వ తేదీన పోర్టు అనుబంధ పరిశ్రమల స్థాపన కోసం 24 గ్రామాల పరిధిలో 30 వేల ఎకరాల భూమి అవసరమని గుర్తించింది. దీన్లో 14,427 ఎకరాల ప్రైవేట్ భూమి సేకరించేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. మరో 15,573 ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్ భూమిని సేకరించేందుకు సిద్ధమైంది. ఇందుకు కనీసం ఆరుగ్రామాలను పూర్తిగా ఖాళీ చేయించవలసి వుంటు-ంది. 2014 ఎన్నికలకు ముందు 2500 ఎకరాలు పోర్టు నిర్మాణానికి సరిపోతోందని చెప్పిన టీడీపీ ఆనక 30 వేల ఎకరాలు అవసరమని భూసేకరణ చేపట్టడం వివాదానికి దారి తీసింది. దేశంలోనే మూడవ స్థానంలో ఉన్న చెన్నయ్ పోర్టు కేవలం 587 ఎకరాల్లోనే ఉంది. కొచ్చిన్ ఓడరేవు రెండు వేల ఎకరాల్లో నిర్మాణం చేశారు. మంగుళూరు 1700 ఎకరాల్లో ఉంది. విశాఖపట్నం దగ్గర కొద్దికాలంక్రితమే నిర్మించిన ప్రైవేట్ ఓడరేవు 2000 ఎకరాల్లోనే వుంది. ఈక్రమంలో ఓడరేవుకు ఎంత స్థలం కావాలి? అన్న గందరగోళం ప్రజలను అయోమయానికి నెట్టి వేసింది. 2019లో అధికారంలోకి వచ్చిన సీఎం వైఎస్ జగన్ బందరు పోర్టుపై ప్రత్యేక దృష్టి సారించారు.



## ఆ పదవికి మాలో చాలా మంది ఉన్నారు.. : అఖిలేష్ యాదవ్

లక్నో: దేశ ప్రధాని పదవి చేపట్టేందుకు మాలో చాలా మంది ఉన్నారని, సమయం వచ్చినప్పుడు ప్రధాని అభ్యర్థి ఎవరనేది నిర్ణయిస్తామని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ అన్నారు. '2024 లోక్‌సభ ఎన్నికలకు ప్రతిపక్షాల తరఫున ప్రధాని అభ్యర్థిగా అఖిలేష్ యాదవే పోటీ బరిలో దిగుతున్నారా..?' అని మీడియా అడిగిన ప్రశ్నకు అఖిలేష్ పైవిధంగా స్పందించారు. కేంద్రంలో బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో కలిసికట్టుగా పోటీచేసేందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమవుతున్నాయి. ఈ మేరకు ఇప్పటికే ప్రతిపక్షాలన్నీ బీహార్‌లో ఒకసారి సమావేశమయ్యాయి. ఈ సమావేశానికి ఖర్గే నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ, మమతాబెనర్జి నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్, అఖిలేష్ నేతృత్వంలోని సమాజ్ వాది పార్టీ, లాలూ నేతృత్వంలోని ఆర్జేడీ, బీహార్ సీఎం నేతృత్వంలోని జేడీయూ సహా మొత్తం 20 ప్రతిపక్ష పార్టీలు హాజరయ్యాయి.

# ఢిల్లీకి వరద హెచ్చరిక



ఢిల్లీ: ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ-కశ్మీర్ వంటి రాష్ట్రాల్లో ఎడతెరపి లేకుండా కురుస్తున్న యమున సహా పలు నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీకి వరద హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం ఉదయం 8 గంటల సమయానికి ఢిల్లీలోని పాత రైల్వే బ్రిడ్జి వద్ద యమునా నదిలో నీటి మట్టం 203.33 మీటర్లను తాకింది. హరియాణాలోని హతిన్‌కుండ్ బ్యారేజ్ నుంచి ఈ ఉదయం యమునా నదిలోకి 2.79లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో నీటిమట్టం పెరిగింది. దీంతో యంత్రాంగం అప్రమత్తమైంది. ఇప్పటికే 16 కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసింది. ఢిల్లీ, నొయిడా, గురుగ్రామ్‌లలో విద్యాసంస్థలకు సోమవారం సెలవు ప్రకటించింది.

17 రైళ్లు రద్దు

ఢిల్లీలో భారీ వర్షాలు కురుస్తుండడం వల్ల ఉత్తర రైల్వే అప్రమత్తమైంది. 17 రైళ్లను రద్దు చేసింది. మరో 12 రైళ్లను దారి మళ్లించింది. రద్దు చేసిన రైళ్లలో ఫిరోజ్‌పూర్ కాంట్ ఎక్స్‌ప్రెస్, అమృత్‌సర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, చండీగఢ్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, చండీగఢ్ -అమృత్‌సర్ జంక్షన్ ఎక్స్‌ప్రెస్ ఉన్నాయి. దారి మళ్లించిన వాటిలో ముంబయి సెంట్రల్- అమృత్‌సర్ ఎక్స్‌ప్రెస్, దౌలత్‌పూర్ చౌక్ ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్లు ఉన్నాయి.

50 ఏళ్ల రికార్డును బద్దలు

గత 24 గంటల్లో ఢిల్లీలో 153 మిల్లీమీటర్ల వర్షం పడగా.. చండీగఢ్, హర్యానాలోని అంబాలాలో వరుసగా 322.2 మిమీ, 224.1 మిమీ వర్షపాతం నమోదైందని భారత వాతావరణ శాఖ (ఎంఐడీ) తెలిపింది. హిమాచల్ ప్రదేశ్‌లోని సోలన్‌లో ఆదివారం 135 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని.. 1971లో ఒక రోజులో 105 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా.. ఇప్పుడు 50 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టిందని సిమ్లా వాతావరణ శాఖ డైరెక్టర్ సురేందర్ పాల్ తెలిపారు.

## మణిపూర్ హింస.. రెండు నెలల్లో 142 మంది మృతి, 5,995 ఎఫ్ఐఆర్‌లు నమోదు



న్యూఢిల్లీ : ఓ తెగకు రిజర్వేషన్లు కల్పించడాన్ని నిరసిస్తూ మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లు హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. గత రెండు నెలల నుంచి మణిపూర్ నిరసనలు, ఆందోళనలతో అట్టుడికి పోతోంది. మణిపూర్ హింసకు సంబంధించి దాఖలైన పిటిషన్లను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహా నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా మణిపూర్‌లో ఇప్పటి వరకు చోటు చేసుకున్న పరిణామాలపై ఆ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించింది. ఇప్పటి వరకు 142 మంది మరణించారని నివేదికలో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. 5,995 ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయని, 6,745 మందిని కస్టడీలోకి తీసుకున్నామని తెలిపింది. ఉద్రిక్త పరిస్థితులను అదుపులో ఉంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని చెప్పింది. ఆరు కేసులను సీబీఐకి బదిలీ చేశామని, దర్యాప్తు కొనసాగుతోందని కోర్టుకు మణిపూర్ ప్రభుత్వం తెలిపింది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో ఉద్యోగ భద్రత కల్పించాలి: ఆదాడి మల్లికార్జునరావు




విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి జులై 10: కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో కే.జి.బి. వి లలో గతంలో పనిచేస్తున్న( పిజిటి%ౖ% సి.ఆర్.టి) ఉపాధ్యాయులు మరియు అధ్యాపకులు లను తిరిగి విధుల్లో కొనసాగించాలని నూతనంగా ఇచ్చిన నోటిఫికేషన్ లో గతంలో చేసిన గెస్ట్ ఫ్యాకల్టీలను పిజిటి ,సిఆర్టి లను కొనసాగిస్తూ కొత్తవారిని మిగిలిన ఖాళీలలో భర్తీ చేయాలని, స్థానిక గాంధీనగర్ ధర్నా చౌక్ లో జరిగిన ధర్నాలో జై భీమ్ దళిత సేన ఎస్సీ ఎస్టీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆదాడి మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ,,తెలుగు ఇంగ్లీష్ ఫ్యాకల్టీ లను, క్రమబద్ధీకరణ చేసి తిరిగి వారి ఉద్యోగాలు వారికి ఇవ్వాలని కేజీబీవీ లలో గెస్ట్ ఫ్యాకల్టీ లను (పిజిటి, సి ఆర్ టి) లను కాంట్రాక్టు పద్ధతిలో కొనసాగిస్తూ తద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని, కోరారు. ఈ కార్యక్రమంలో ఎం. సి .అంకమ్మ, ఎస్ .అనిత ,పి. ఝాన్సీ ,జుబెదా బేగం. బి. అనిత ,ఎం .హరిత, యు. రమణమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వసంతను విమర్శించే అర్హత టీడీపీ వాళ్లకు లేదు



మైలవరం, ప్రజా పాలన ప్రతినిధి జూలై 10: టీడీపీ నాయకులు వారి ఉనికి కాపాడుకోవడానికి బస్సు యాత్రలు చేపట్టారని వైసీపీ జి.కొండూరు మండల సచివాలయాల కో ఆర్డినేటర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కాజా బ్రహ్మయ్య పేర్కొన్నారు. జి.కొండూరులో ఆయన సోమవారం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ నేతలకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ను విమర్శించే అర్హత లేదన్నారు. కోవిడ్ సమయంలో కూడా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఇక్కడే అందుబాటులో ఉంటూ పార్టీ కేడర్ను చైతన్య పరుస్తూ పలు సేవా కార్యక్రమాలు చేశారన్నారు. అదే సమయంలో 'ప్రజలు ఉంటే ఉన్నారు చస్తే చచ్చారు, తన ప్రాణం రక్షించుకుంటే చాలు' అన్నచందంగా మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యవహరించారన్నారు. ఇక్కడి నుంచి దూరంగా పారిపోయాడన్నారు. ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడే సమయంలో మళ్లీ కల్లబొల్లి మాటలు చెప్పి, అసత్య ప్రచారం చేస్తూ ఓట్లు అడుక్కోవడానికి కొత్త డ్రామాకు దేవినేని ఉమా తెరలేపాడన్నారు. ఎమ్మెల్యే వసంతపై నిందలు వేస్తే మర్యాదగా ఉండదని ఉమాను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, కేడిసిసిబి మాజీ వైస్ చైర్మన్ వేములకొండ రాంబాబు, సర్పంచ్ అరుణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు వేములకొండ విష్ణు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## రైతు బజార్‌లో సబ్సిడీపై టమాటాలు పంపిణీ



నూజివీడు, జూలై 10, ప్రజాపాలన ప్రతినిధి:నూజివీడు పట్టణంలో ఉన్న రైతు బజారులో 50 రూపాయలకు సబ్సిడీపై టమాటాలు సరఫరా చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉండడంతో కూరగాయల ధరలు పెరిగినట్లు చెప్పారు. సామాన్యులు అమితంగా ఇష్టపడే టమాటా ఒక్కసారిగా 100 రూపాయలకు చేరువకు రావడంతో, అందరికీ అందుబాటులో ఉండేందుకు సబ్సిడీపై కిలో 50 రూపాయలకు ప్రజలకు అందిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం సీఎం జగన్మోహన్ రెడ్డి సకాలంలో సరైన నిర్ణయం తీసుకొని ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. రోజు విడిచి రోజు వెయ్యి కేజీలు టమాటాలను రైతు బజార్లకు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు శీలం రాము, కౌన్సిలర్ కందుల సత్యనారాయణ, రైతు బజార్ ఎస్టేట్ అధికారి కొలుసు పుష్పవల్లి, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.





**దళిత, గిరిజన ఉద్యోగుల, ఉపాధ్యాయుల ప్రమోషన్స్ లో రిజర్వేషన్లు నిర్వీర్యం చేసే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గమైన కులదురంకార కుట్రలు, చర్యలను వ్యతిరేకిస్తూ విజయవాడ ధర్నా చౌక వద్ద జరిగిన దళిత గిరిజన ప్రజాసంఘాల జెఏసి ధర్నా లో పాల్గొన్న ఉద్యోగ , ప్రజాసంఘాల నాయకులు ఉద్యోగులు .**

# ఛానల్ అభివృద్ధికి, పార్స్ బలోపేతానికి కృషి చేస్తాం...

### ఛానల్ డైరెక్టర్ లుగా భాధ్యతలు స్వీకరించిన స్టీల్ ప్లాంట్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు...

### స్టీల్ ప్లాంట్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులతో పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కే.శివ భాగ్యరావు భేటీ



విశాఖపట్టణం (ప్రజాపాలన ప్రతినిధి): బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజనులందరిని ఐక్యం చేస్తున్న స్నేహ టీవీ,,మాస్టర్ కీ టీవీ ఛానల్ ఫౌండర్, స్నేహ ఆర్గనైజేషన్స్ చైర్మన్, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కే శివ భాగ్య రావు ఆదివారం స్టీల్ ప్లాంట్ ఎస్సీ ఎస్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన బహుజన టీవీ ఛానల్ మాస్టర్ కీ గురించి పార్స్ బలోపేతం గురించి స్టీల్ ప్లాంట్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ వారిని సహకరించవలసిందిగా కోరారు. ఆయన పిలుపుకు స్పందించిన అసోసియేషన్ నాయకులు ఛానల్ డైరెక్టర్స్ గా బాధ్యతలు తీసుకోవడానికి, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి బలోపేతానికి అసోసియేషన్ నాయకులు ముందుకు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ సీఈఓ ఏ పున్నారావు,పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ప్రసాద్ రావు,స్టేట్ కోఆర్డినేటర్ డి కె వి ప్రకాష్, రిటైర్డ్ స్టీల్ ప్లాంట్ ఎంప్లాయ్ చిరంజీవి, కె. బాల శౌరి,ఎల్ వి రమణా రావు, యు శ్రీనివాస్ రావు, ఎస్.సత్యనారాయణ,డి. పుల్లారావు పాల్గొన్నారు.

## జిల్లాలో విద్యావ్యవస్థను బలోపేతం చేయండి..!కృష్ణా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు...!



మచిలీపట్నం, కలెక్టరేట్ జులై 10 ప్రజాపాలన:రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాలను సాధించేందుకు అన్ని విధాలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి విద్యావ్యవస్థ, జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష, పేదలందరికీ ఇళ్లు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్ట పరచాలని సంకల్పించి అనేక సంస్కరణలు తీసుకొస్తోందన్నారు. ఇందులో భాగంగానే నాడు నేడు ద్వారా విద్యాసంస్థల లో మౌలిక సదుపాయాలు కల్పించి వాటి రూపురేఖలను మారుస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఎలాంటి భారం కలగకుండా జగనన్న అమ్మఒడి, విద్యా కానుక, వసతి దీవెన, గోరుముద్ద వంటి సదుపాయాలతో పాటు ట్యాబులు కూడా అందించి మంచి ఉపాధ్యాయులచే విద్యా బోధన చేయడం జరుగుతుందన్నారు. నూతన విద్యా విధానంలో భాగంగా విద్యార్థులకు తాజా సాంకేతిక విలువలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన 729 ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ (ఐఎఫ్ పి) లో ఇప్పటివరకు సరఫరా చేసిన 538 ప్యానల్లను సంబంధిత పాఠశాలల్లో వెంటనే విద్యుత్ కనెక్షన్లతో బిగించి వినియోగంలోకి తీసుకొని రావాలన్నారు.అలాగే జిల్లాకు సరఫరా చేసిన 138 స్మార్ట్ టీవీలను కూడా ప్రాథమిక పాఠశాలల్లో వెంటనే అమర్చి వినియోగించాలన్నారు. పాఠశాలల్లో ఇంకా పూర్తిస్థాయిలో ప్యానల్స్ ని ఏర్పాటు చేయకపోవడం, ఏర్పాటుచేసిన విద్యుత్ సౌకర్యం కల్పించకపోవడం పట్ల పాఠశాల విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ అసంతృప్తి వ్యక్తం చేశారని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రస్తావించారు.ఇకపై వచ్చిన రోజునే వాటిని బిగించి వినియోగం లోకి తీసుకొచ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్యానల్స్ వినియోగానికి సంబంధించి ఉపాధ్యాయులకు సరైన అవగాహన కల్పించాలన్నారు.మొదటి విడత లో నాడు నేడు పనులుచేపట్టిన పాఠశాలల్లో తప్పనిసరిగా ఈ ప్యానల్స్ ఏర్పాటు చేయాలన్నారు.ప్రభుత్వం నుండి సరఫరా చేసే సామాగ్రిని ఎప్పటికప్పుడు వెంటనే అమర్చేందుకు విద్యాధికారులు, ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వంద శాతం అక్షరాస్యత సాధించే క్రమంలో బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించేందుకు మండల విద్యాధికారులు సంబంధిత గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది వాలంటీర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు 82 శాతం గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పూర్తయిందని ఇంకా పనితీరు మెరుగుపరుచుకుని నూటికి నూరు శాతం సాధించేందుకు కృషి చేయాలన్నారు.క్షేత్రస్థాయిలో విద్యాసంస్థల్లో ఏమి జరుగుతోంది ఉపాధ్యాయుల పనితీరు ఎలాగుంది సమీక్షించాలని మండల విద్యాధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని తాను ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని ఆ సమయంలో ఏవైనా లోపాలు ఉంటే బాధ్యులైన వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ టెలికాన్ఫరెన్స్లో డిఇఓ తాహేరా సుల్తానా , డి ఎల్ డి ఓ సుబ్బారావు పలువురు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం నూతన డిప్యూటీ మేయర్లు వీరే



మచిలీపట్నం, జులై 10 ప్రజాపాలన: మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ నూతన డిప్యూటీ మేయర్ల ఎన్నికను ఈ నెల 13న నిర్వహించనున్నారు. నూతన డిప్యూటీ మేయర్లుగా 3వ డివిజన్ కార్పొరేటర్ శీలం భారతి, 26వ డివిజన్ కార్పొరేటర్ వరాడ్ ఎాటి విజయలక్ష్మి పేర్లను స్థానిక ఎమ్మెల్యే పేర్ని నాని ఖరారు చేశారు. గతంలో జరిగిన ఒప్పందం మేరకు ఇప్పటి వరకు డెప్యూటీ మేయర్లుగా వ్యవహరించిన తంతిపూడి కవిత, లంకా సూరిబాబు ఇటీవలే తమ పదవులకు రాజీనామా చేశారు.

# నేను నీకు ఛాలెంజ్ చేస్తున్నాను..

**నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా నరసరావుపేట జూలై 10 ప్రజా పాలన ప్రతినిధి.అబద్దాల అరవింద్ బాబు ముందు నీవు మాట్లాడటం నేర్చుకో మీకు దమ్ము ధైర్యం ఉంటే ఆధారాలు చూపించి మాట్లాడు నోటికి వచ్చినట్లు మాట్లాడటం కరెక్ట్ కాదు అని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం గుంటూరు రోడ్ లోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నోరు ఉంది కదా అని అబద్ధాలు మాట్లాడటం సరైన కాదని అన్నారు కేసనపల్లి రెండెకరాల పొలంలో 1924 నుండి పట్టే పెద్ద వీరయ్య కొనుగోలు చేశాడని అతని పేరు మీద అడంగలు, ఆర్ఎస్ సార్ ఉందని తెలిపారు. 1984లో రంగా వెంకటేశ్వర్లు కొనుగోలు చేశారని తరువాత 200 2 లో గౌరీ శ్రీనివాసరావు కొనుగోలు చేశాడని తరువాత 2002లో కనుమరులపూడి ఆంజనేయ గుప్తా పేరు మీద మారిందని ఇప్పుడు అతను స్వాధీనంలో ఉందని తెలిపారు .అరవింద బాబు తెలియకుండా అబద్ధాలు మాట్లాడటం కరెక్ట్ కాదని అన్నారు .అదేవిధంగా ములకలూరులో దేవుడు మన్యం కబ్జా అయిందని ఎమ్మెల్యే అనుచరులు కబ్జా చేశారని మాట్లాడటం సరికాదని అన్నారు అక్కడ చేసింది అక్కడ పనిచేసే పూజారి హస్తం ఉందని అన్నారు. వారిని విచారించి అరెస్టు చేస్తామని అన్నారు. సోమవారం నరసరావుపేటలో జరిగే స్పందన అంటే అరవింద బాబు స్పందనగా మారిందని విద్దేవా వేశారు. ప్రతిదీ నోటికి వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడని వారంలో రెండువేల కోట్ల రూపాయలు ఎమ్మెల్యే సంపాదించడం చెప్పటం విడ్డూరంగా ఉందని అన్నారుఎం అతని సీటు కోసం నిత్యం నాపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అరవింద బాబు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని అన్నారు.

**వాలంటీర్లకు పవన్ కళ్యాణ్ తక్షణమే క్షమాపణ చెప్పాలి**

ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్ లో వాలంటరీ వ్యవస్థ చాలా గొప్ప వ్యవస్థని కోవిడ్ టైంలో వాలంటీర్లు చేసిన త్యాగం మరువలేనిదని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మాట్లాడే విధానం సరైన కాదని అన్నారు 18,000 మంది మహిళలను డ్రాప్ చేసి వేరే ప్రదేశాలకు పంపించారు అటూ మాట్లాడటం సరైన కాదని అన్నారు. వాలంటీర్లు గౌరవపదంగా 5000 రూపాయలతో ఉద్యోగాలు చేస్తున్నారని అలాంటి వారిపై నిందలు వేయటం సరికాదని అన్నారు. పవన్ కళ్యాణ్ బేషరగా వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని అన్నారు. గతంలో కూడా చంద్రబాబు నాయుడు వాలంటీర్ గురించి చులకన భావంతో మాట్లాడాలని సంచులు మోసే వాళ్లే కదా వాలంటీర్లని అని అన్నారని అన్నారు .వాలంటీర్లు వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల అందుతున్నాయని ఒకటో తారీకు తెల్లవారుజామున ఇంటి తలుపు కొట్టి పెన్షన్ ఇస్తున్నారని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్లు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి వాళ్లకి అందే విధంగా ఎంత కృషి చేస్తున్నారని అలాంటి వాలంటీర్లను తప్పుగా మాట్లాడటం పవన్ కళ్యాణ్ కి పద్ధతి కాదని తక్షణమే పవన్ కళ్యాణ్ వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## కోన ప్రభాకరరావు 108.వ జయంతి సందర్భంగా కూనపరెడ్డి అవినాష్ నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





బాపట్ల జిల్లా ప్రజా పాలన జూలై 10: బాపట్ల అభివృద్ధికి ఆధ్యుడు, బాపట్లకి కృష్ణనది జలాలను సురక్షిత మంచి త్రాగు నీరుని అందించిన భగీరథుడు బాపట్ల శాసన సభ్యులుగా మూడు పర్యాయాలు ఎన్నికైన వ్యక్తి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మంత్రిగా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతిగా, సిక్కిం, మహారాష్ట్ర గవర్నర్ గా సేవలందించిన మహనీయులు స్వర్గీయ కోన ప్రభాకరరావు 108.వ జయంతి సందర్భంగా వారిని స్మరిస్తూ.శారా ఫెయిత ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న 20..25 మంది పెద అనాధ విద్యార్థుల కు.%హా=జూ% నాయకులు కూనపరెడ్డి అవినాష్ నాయుడు ఆధ్వర్యంలో.బాపట్ల టౌన్%జ×% పూండ్ల క్రిష్టయ్య చేతులమీదుగా అన్నప్రధానం వితరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో 15వ.వార్డ్ ఇంచార్జ్ తన్నీరు అంకమ్మరావు 16వ. వార్డ్ ఇంచార్జ్ సాంబ చెన్నకేశవులు సచివాలయ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి మరికొందరు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టిడిపి డివిజన్ ఇంచార్జ్ దిలీప్ కుమార్‌కు సత్కారం.. !



మచిలీపట్నం, జులై 10 ప్రజాపాలన: సోమవారం మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి డివిజన్ ఇంచార్జ్ దిలీప్ కుమార్ ను మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య సత్కరించారు. వై. సి .పి. ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ మరియు ఇతర పార్టీల సానుభూతిపరుల ఓట్లను ఓటర్ లిస్టులో తారుమారు చేసి, ఓట్లను తొలగించి, దొంగ ఓట్లను ఎక్కిస్తున్న ప్రభుత్వంపై హైకోర్టులో పిల్ వేసి ఓట్లు విషయంలో జరుగుతున్న అవకతవకలను దేశం మొత్తం చర్చించే విధంగా చేసిన మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ డివిజన్ ఇంచార్జ్ ఐ.దిలీప్ కుమార్ ని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్యలు , శాలువా తో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు , కార్యకర్తలు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి:ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎదుర్కొన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ బి డి ఎస్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ గారికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోనిలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం చాలా దౌర్భాగ్యకరమని తెలియజేశారు ఇంటర్మీడియట్ విద్యార్థులకు సమకూరమైన ధరలో పాఠ్యపుస్తకాలను అందజేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు అలాగే నారాయణ శ్రీ చైతన్య లాంటి కళాశాలలో ఒక్కో విద్యార్థికి 40 వేలు చొప్పున విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నారని తెలియజేశారు వెంటనే ఈ అక్రమ ఫీజు దోపిడీ నివారించి విద్యార్థులకు నాణ్యమైన చదువు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు లేనిపక్షంలో విద్యార్థుల సంఘాల నాయకులతో కలిసి పెద్ద పోరాటాలకి శ్రీకారం చూడటానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యోహాన్, సాయి ,జ్ఞానేశ్వర్, వెంకటేష్, పవన్ ,యుగంధర్, తదితర నాయకులు పాల్గొన్నారు

## మా గురువులు మాకు కావాలి



నంద్యాల ప్రజాపాలన ప్రతినిధి :నంద్యాల పట్టణంలో ఉన్న మదరస దారుల్ అమన్ విద్యార్థులు తల్లిదండ్రులు కలసి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మాకు చదువుని బోధించిన గురువులు తిరిగి కావాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రులు వెళ్లి అక్కడ ఉన్న నిర్వాహకులను అడిగితే మేమే పెట్టిన గురువులు ఉంటారు లేకపోతే మీ ఇష్టం అని చెప్పడం పద్ధతి కాదని వారు తెలియజేశారు .నేడు విద్యార్థులను విస్మరించి వారిపై కర్కశంగా వ్యవహరించడం దారుణమని అన్నారు.మా చదువు పూర్తి అయ్యేంతవరకు మా గురువులను నమ్మి వస్తే మా సదువు అయిపోయిన తర్వాత మీ ఇష్టం అని వాళ్ళు తెలిపారు. జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకొని తక్షణమే మాకు న్యాయం చేయాలని విద్యార్థులు విద్యార్థ తల్లిదండ్రులు కోరారు..

## అంగన్వాడి సంఘాలు36 గంటల నిరసన కార్యక్రమం



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూలై 10: బాపట్ల జిల్లా, బాపట్ల పాత బస్టాండ్ వద్ద నిరసన చేపడుతున్న అంగన్వాడీలు అంగన్వాడీలకు కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ తదితర సౌకర్యాలు కల్పించాలని అంగన్వాడి సంఘాల వారు కోరారు. కాగా అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని దేశ వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం బాపట్ల పాత బస్టాండ్ వద్ద 36 గంటల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలు, హెల్పర్లు వందలాది మంది అక్కడికి చేరుకుని నిరసనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి సంఘాలు పాల్గొన్నారు.

## సీఎం జగనన్నతోనే.. జనరంజక పాలన: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ప్రజాపాలన న్యూస్: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యం జనరంజక పాలన కొనసాగుతోందని చంద్రగిరి వైఎస్సార్సీపీ 2024 ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఇరంగారిపల్లి పంచాయతీ పరిధిలో సోమవారం గడపగపడకు మహా పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని ఫకీర్ పేట, శ్రీనివాసనగర్, ఇరంగారి పల్లిలో మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం లభించింది. పార్టీ శ్రేణులు, ప్రజలు గజ మాలలు, శాలువలతో సత్కరించారు. మహిళలు హారతులు పట్టి ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ బుక్ లెట్లను అందజేశారు. ప్రతి ఇంట ఆహ్వానం పలికి ప్రజలు ఆతిథ్యం ఇచ్చారు. ఫకీర్ పేటలో దర్గాను సందర్శించిన మోహిత్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీఎం జగనన్న పాలనలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజల కోసం అహర్నిశలు చేస్తున్న కృషిని విశదీకరించారు. ప్రజా వినతులను సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు. నియోజకవర్గంలో అర్హత కలిగిన ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాలు అందకుండా మిగిలిపోరాదని స్పష్టం చేశారు. అధికారులు, పార్టీ శ్రేణులు వెంట నడిచారు. ప్రజలతో మమేకమవుతూ.. ప్రజా వినతులు స్వీకరించారు.

## రంప యర్రంపాలెంలో మీ భవిష్యత్ గ్యారంటీ టీడీపీ తోనే



గోకవరం జులై 9 ప్రజాపాలన: టిడిపి తోనే మీ భవిష్యత్తుకు గ్యారంటీ" ఇస్తూ మహానాడు వేదికగా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో కరపత్రాలను రంప యర్రంపాలెం క్లస్టర్ 2 ఇంచార్జ్ ఉంగరాల రాము ఆధ్వర్యంలో గ్రామంలో యూనిట్ ఇంచార్జ్. గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్యం పెద్దబ్బులు ఐ టిడిపి నియోజకవర్గం ఛాంపియన్ నాయకులు ఉంగరాల గణేష్, గ్రామ సర్పంచ్ పాదంపూడి హర్షిత ప్రకాష్ .బూత్ ఇన్చార్జులు గుత్తు రై నాగేశ్వరరావు గోలి రాజు. గంట సిలకయ్య ,తెలుగు దేశం పార్టీ నాయకులు పప్పు రాఘవులు, ఇంటింటికి మీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ ఉంగరాల రాము మాట్లాడుతూ సంపద సృష్టించడం ఆ సంపద ద్వారానే సంక్షేమ పథకాలు అమలు చేయడం ఒక్క చంద్రబాబు నాయుడు కే సాధ్యమని అన్నారు.సంక్షేమ పథకాల పేరుతో వైసిపి ప్రభుత్వం పేదలకు 10 రూ.లు ఇచ్చి 90 రూ.లు కొట్టేస్తున్నారని నిత్యవసర రేట్లు విపరీతంగా పెరిగిపోయాయని. గుర్తు చేశారు. వచ్చే 2024 ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి జగ్గంపేట నియోజకవర్గంలో జ్యోతుల నెహ్రూ కి మన గ్రామం నుండి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని అభ్యర్థించారు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకుని ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు.వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం గద్దె దించడం ఖాయమని రాము అన్నారు.ఈ కార్యక్రమంలో నరాల మురళి. నావనసి గణపతి. బుక్కా ప్రసాద్. దేవరపు పెద్దకాపు. ఎర్ర రాంబాబు. బుక్క దుర్గ. చీకట్ల శ్రీను. పంతం వీరబాబు. గంధం బుజ్జి. వరసాల గుబ్బ రాజు. గుడిసె లక్ష్మీనారాయణ.

## స్మశాన వాటికకు వంతెనను నిర్మించాలి



గోకవరం జులై 9 ప్రజా పాలన : కామరాజుపేట లో స్మశాన వాటికకు వెళ్లే మార్గం సరిగా లేకపోవడంతో సమస్యపై స్పందించిన తెలుగుదేశం నాయకులు గోకవరం మాజీ జెడ్పిటీసీ డాక్టర్ బోస్ బాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 12 కులాలకు సంబంధించి స్మశాన వాటికకు వెళ్లే రహదారి బాగోలేక చాలామంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎవరైనా చనిపోతే కాలవదాటుకొని స్మశానంలోకి వెళ్ళవలసి వస్తుందని ఇంకా పూర్తిగా వర్షాకాలం రాలేదు ఇప్పుడే ఇలా ఉంటే వర్షాకాలంలో వాళ్ళ పరిస్థితి ఏమిటి దీనిపై వెంటనే గోకవరం మండలానికి సంబంధించిన అధికారులు నాయకులకు ఈ సమస్యను వెంటనే పరిష్కరించి కామరాజుపేట గ్రామ ప్రజలందరికీ కూడా ఇబ్బంది లేకుండా చూడవలసిందిగా కోరారు. మీరు చూడని పక్షంలో జగ్గంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారి దృష్టికి తీసుకువెళ్లి గౌరవ జిల్లా కలెక్టర్ గారికి మెమరాండం ఇవ్వడం జరుగుతుందనిహెచ్చరించారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని గోకవరం బోసు బాబు డిమాండ్ చేశారు.

## అంగన్వాడీ టీచర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి.. ఎపిటిఎఫ్(1938) డిమాండ్





గుంటూరు:– గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద 36 గంటల అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ సంఘం పిలుపు మేరకు జరిగిన నిరసన కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ %ం% వర్కర్స్ సమస్యలు,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నెలకు1500/–లుపెంచాలనీ,ఐసిడిసికు బడ్జెట్ ను పెంచాలనీ, వేతనంతో కూడిన మెడికల్ లీవు సౌకర్యం ను కల్పించాలనీ, వైయస్ ఆర్ సంపూర్ణ పోషణ మెమో చార్జీలు పెంచాలనీ సీనియారిటి ప్రకారం వేతనాలు చెల్లించాలనీ,సూపర్ వేజర్ పోస్ట్ లు వయో పరిమితిని పెంచాలనే అనేక న్యాయమైన కోర్కెలు వెంటనే పరిష్కారం చేయాలనీ,వారు చేసే న్యాయమైన కోర్కెలు తీర్చాలనీ చేసే నిరసనలకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) గుంటూరు జిల్లా మద్దతు ప్రకటిస్తున్నట్లు గుంటూరు జిల్లా ప్రదాన కార్యదర్శి మేకల సుబ్బారావు ఆ సమావేశంలో అంగన్వాడీ టీచర్స్ తెలిపారు.

## వైసీపీ కార్యకర్త జోగి రాజా పై చర్యలు తీసుకోవాలి



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూలై 10:ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నరేంద్ర వర్మ పై అగౌరవంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వైసీపీ కార్యకర్త జోగి రాజాపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ను కోరారు. ఈ మేరకు సోమవారం టిడిపి నాయకులతో కలిసి ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా జోగి రాజా వైఖరి తీవ్ర వివాదాస్పదంగా ఉందన్నారు. మా నాయకుడు నరేంద్ర వర్మను విమర్శించే స్థాయి జోగి రాజాకు లేదన్నారు. ఎమ్మెల్యే కోన రఘుపతి అండదండలతోనే రాజా ఈ విమర్శలు చేస్తున్నాడని సరోజిని మండిపడ్డారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించడం మా నాయకుడు చేసిన తప్పా..! రాజ్యాంగంలో ప్రతిపక్ష పార్టీకి ప్రశ్నించే హక్కు ప్రతిపక్ష పార్టీకి లేదా అంటూ సరోజిని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో జోగి రాజా రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడం వల్ల పట్టణంలో ఘర్షణలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఏదైనా జరగరాని పరిణామాలు జరిగితే దానికి ఎమ్మెల్యే బాధ్యత వహిస్తారా అంటూ ప్రశ్నించారు. జోగి రాజా మా నాయకుడిని అగౌరవంగా మాట్లాడినట్లు మేము కూడా ఎమ్మెల్యేను మాట్లాడగలమని.. కానీ మా నాయకుడు అది మాకు నేర్పలేదని సరోజినీ అన్నారు. క్రమశిక్షణకు మారుపేరు టిడిపి అన్నారు. మా మంచితనాన్ని ఆసరాగా చేసుకుని నరేంద్ర వర్మపై అదే పనిగా అసభ్యకరంగా మాట్లాడితే ఇకపై చూస్తూ ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ స్పందించి ఇక భవిష్యత్తులో రాజా ఇలాంటి చౌకబారు విమర్శలకు పాల్పడకుండా చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాము డిజిపిని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. ఎస్పీకి ఫిర్యాదు చేసిన వారిలో పట్టణ టిడిపి అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మైనార్టీ నాయకులు ఫరీద్ మస్తాన్, పల్లం జీవన్, కూచిపూడి ఝాన్సీ రాణి, సూరగాని శేఖర్, మందపాటి ఆంద్రేయ, ఐనంపూడి షాలేం రాజు ఉన్నారు.

## కువైట్ వంటి అరబ్బు దేశాలమోజులో గుడ్డిగా ఏజన్సీలను నమ్మి మోసపోవద్దు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్





బాపట్ల జిల్లా ప్రజా పాలన జూలై 10: బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ .కువైట్ వంటి అరబ్బు దేశాలకు వెళ్ళి డబ్బు సంపాదించాలనే మోజుతో గుడ్డిగా ఏజన్సీలను నమ్మి మోసపోవద్దు: జిల్లా ఎస్పీ బాపట్ల జిల్లాలో నిర్వహించిన పోలీసు స్పందన కార్యక్రమంకు 59 ఫిర్యాదులు. జులై 10న సోమవారం ప్రజల నుండి వచ్చే ఫిర్యాధులను పరిష్కరించుటకు ఎస్పీ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమంను నిర్వహించారు. జిల్లా పరిధిలోని ప్రజలు నేరుగా వచ్చి కలిసి వారి యొక్క సమస్యలు గురించి ఎస్పీ కి వ్రాత పూర్వక అర్జీల రూపములో విన్నవించుకున్నారు. ఈ స్పందన కార్యక్రమములో ఎక్కువగా కుటుంబ కలహాలు, భర్త అత్తారింటి వేదింపులు, భూ వివాదాలు, జాబ్ మోసాలు మరియు ఇతర సమస్యల గురించి ప్రజల నుండి 59 వినతులు వచ్చినవి.ఎస్పీ ప్రతి ఒక్కరి యొక్క ఫిర్యాదు గురించి సమగ్రంగా అడిగి తెలుసుకొని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ప్రతి ఫిర్యాదుపై సంబందిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో సత్వర చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం అందించాలని ఎస్పీ ఆదేశించారు. అలాగే స్పందన ఫిర్యాదులపై ఎలాంటి అలస్వతం వహించరాదని, స్పందన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వవలసిందిగా అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని ప్రజలు కువైట్ వంటి ఇతరదేశలకు వెళ్ళి డబ్బు సంపాదించాలనే మోజుతో గుడ్డిగా ఏజన్సీలను నమ్మి మోసపోవద్దునని తెలిపారు. ఎవరైనా జీవనోపాధికోసం కువైట్ వంటి అరబ్బు దేశాలకు వలస వెళ్ళే టప్పుడు ఏజన్సీల మాయలో పడి మోసపోకుండా సమగ్రంగా విచారించుకొని నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ప్రజలను మోసం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.ఈ స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటుగా అడిషనల్ ఎస్పీ పి.మహేష్, స్పందన సెల్ ఇన్స్పెక్టర్ వి.మాలకొండయ్య మరియు సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## పేద వర్గాలకు అందుబాటులో మల్టీస్పెషాల్టీ వైద్య సేవలు...

విజయవాడ: స్మైల్ మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అజిత్ సింగ్ నగర్ సబ్ స్టేషన్ సమీపంలోని హాస్పటల్ ఆవరణలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని సీఈవో, డాక్టర్ వి, వెంకట్ , స్వర డైరెక్టర్ ,డాక్టర్ అవినాష్ లాంఛనంగా ప్రారంభించారు . ప్రసూతి మరియు స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ గౌతమి, చిన్నపిల్లల వైద్య నిపుణులు , డాక్టర్ కె, రాజేకర్ బాబు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు .అజిత్ సింగ్ నగర్, పాయకాపురం పరిసరప్రాంతాల నుండి 200 మందికి పైగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. పేద వర్గాలు అధికంగా నివసించే అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో ఉచితంగా మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్న స్మైల్ హాస్పిటల్ నిర్వాహకులను స్థానికులు అభినందించారు...వైద్య శిబిరాన్ని స్మైల్ తల్లి పిల్లల హాస్పిటల్, స్వర హాస్పిటల్ సిబ్బంది పర్యవేక్షించారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 11, జులై 2023

# మోటర్‌తో రైతు బంధం

ఓ ఇరువై ఐదేండ్ల కిందనుకుంటా.. 'అద్దుల్లా.. గీ జరంల బాయికాడికేం బోతవ్ తియ్' అంటున్న నా పెండ్లాం లక్ష్మితోని.. 'మనకేమో మగవోరదు లేకపాయె? ఇద్దరాడివిల్లల్నేమో అత్తగారింటికి సాగదోల్తిమి, కరెంటు పాడుగాను మజ్జాన్నమేమో రాదు, ఈ మబ్బుల మూడింటికి వొయి కరెంటు వెట్టకుంటే అటు పొలం ఎండిపోతది, ఇటు మోటర్ కాలిపోతది..' అనుకుంటా పానం శాతగాకున్నా.. నెత్తిమీంచెల్లి ఓ శెద్దరి కప్పుకొని బాయికాడికి బైలెల్లిన. ఇట్లా శిమ్మశీకట్ల బాయికాడికి వోవుడు అలవాటే గని.. ఆ రోజెందుకో పానం సవసవా అనేసరికి లక్ష్మి అద్దనుడు వెట్టింది. దాని మాటిని బాయికాడికి పోకున్నా ఐపోవు. మబ్బుల మూడింటికి ఎవ్వలుంటరు, ఎవ్వలుండరు. ఇగ నా బాధ చెప్పరానిది. అసోంటి బాధ పగోనిగ్గూడ రావొద్దు. కరెంటు మోటర్ ఒత్తొద్దామని మీటర్ డబ్బా కాడికి వోయిన. అంతే పానం గిర్రుమని తిరిగి కిందవడ్డా. ఏమైందో, ఏమోనని కండ్లు దెర్సి సూసేసరికి బాయిల వడి ఉన్న. కొంచెం ఈతొచ్చు గావట్టి ఆయాళ్ల బతికి బైట వడ్డ. బాయిలున్న ఫుట్‌వాల్ పైపును దొరుకవట్టుకొని.. ఓరి కిట్టయ్య రారో, ఓరి ఎల్లయ్య రారో అని కీకలేసుడు షురూ జేసిన. ఆ కీకలు నాయి నాకే ఇనవడ్తున్నయి గని వాళ్లకు మాత్రం ఇనవల్లే.. ఇగ ఆ నాత్రి నాకు నరకం కనవడ్డదనుకోర్రి. శిక్కగున్న శీకటి పల్సగైతున్నది.. అంటే ఆరు, ఆరున్నర గొడ్తున్నదనుకొని మళ్లోసారి 'ఓరి బాలయ్యో.. ఓరి చంద్రయ్యో%ౌ% ఓరి రాజిరెడ్డిగా' అని మొత్తుకునుడు షురూ జేసిన. కిష్టారెడ్డి, ఎల్లారెడ్డి, చింతల చంద్రయ్య, కుర్మ బాలయ్య అందరు కట్టగట్టుకొని అచ్చిర్రు. మంచం కోళ్లకు నాలుగు తాళ్లు కట్టి బాయిలకిడ్సిర్రు. ఆ మంచం మీద బాయి గడ్డకెక్కేసరికి ఏడు గొట్టింది. ఆ రోజు నా పానం పోయినంత పనైంది. ఓ పదిహేనేండ్ల కిందనుకుంటా.. మాకు షిఫ్టుల కింద కరెంటు ఇస్తుండె అప్పటి ప్రభుత్వం. అద్దుమనాత్రి 12 గంటలకు కరెంటు బంజేసొద్దామని బాయికాడికి వోయిన. పోంగ మంచిగనే వోయిన గని, పోయిరాంగనే ఆ తేలు పాడుగాను కరెస్టు కాలు మీద కాటేసింది. అదసలే నల్ల తేలు. నాకిగ ఒగ మంట గాదు. నా ఎరుకల నల్ల తేలు కుట్టి సచ్చిపోయినోళ్లు వందలకమాన మంది ఉన్నరు. ఇప్పుడే దవాఖానకు వోయినా పాము కాటుకు మం దు, తేలు కాటుకు మందు, కుక్క కాటుకు మందు దొరుకుతున్నది గనీ, ఇప్పట్లెక్క అప్పు టి దవాఖాన్లల్ల మందా, మాకా..? ఇగ అద్దు మ నాత్రి తేలు మంత్రం ఏసేటాయ్నె దగ్గరికి వోయినం. నా నమ్మకమో.. లేక అదృట్టమో గనీ నల్ల తేలు కుట్టినా బతికి బైటవడ్డ. నా పేరు వంగల రాజిరెడ్డి, మాది కన్నారం జిల్లా, గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి ఊరు. మా బాపు నర్సింహారెడ్డి ఒక్కడే. ఆయనకు నేనొక్కన్నే. మా బాపు పోంగ పోంగ పన్నెండెకరాల భూమి, రెండు బాయిలు అప్పుజెప్పి వోయిండు. నాకు ఇద్దరాడివిల్లలు. తలా నాలుగెకురాల భూమిచ్చి లగ్గం జేసిన. వాళ్లకూ పిల్లలైంద్రు. వాళ్ల సంసారం వాళ్లకైంది. నేనూ, లక్ష్మీ ఇద్దరం ఓ నాలుగెకురాల భూమిల ఎవుసం జేసుకుంటా పబ్బం గడుపుతున్నం. అనాది నుంచి మాది రైతు కుటుంబమే. ఎంత పెద్ద రైతుకైనా, ఎన్ని పైసలున్నోనికైనా అదాతుకు పది రూపాలు గూడ అందయి. మన మంత్రం మనకు వారదన్నట్టు.. ఒక్కోపారి మన పైసలే గనీ మన ఆపతికి అక్కర్రాకుంటయితయి. నా డబ్బు ఏండ్ల జీవితంల ఇసొంటి అనుభవాలు మస్తుగున్నయి. అందుకే అక్కెరకు పనికొస్తయని ఇన్ని పైసల్ ఎప్పుడూ అకౌంట్ల ఉంచుకుంటా. 'రైతుబంధు, ఆసరా' పథకాలే నాకు అకౌంట్ల పైసలు జమజేసుడు నేర్పినయి. అవును, నాకు పసలుకు 21,531 రూపాలు రైతుబంధు పైసలు నా అకౌంట్ల వడ్తయి. అవి పో ను నెలనెలా 2,016 రూపాల ఆసరా పింఛన్ అకౌంట్ల జమయితది. అవట్లనే అకౌంట్లుంటయి, ఏమన్న అవసరానికి పనికొస్తయని అన్లకెల్లి రూపాయి గూడ ముట్ట. ముప్పై ఏండ్ల కింద తెచ్చిన బాయి మోటార్ మొన్నెందుకో బాగ సతాయించుడు వెట్టింది. పెండ నీళ్లు, బురద నీళ్లు ఎన్ని బకీట్లు వోసినా బాయిలకెల్లి నీళ్లిగ్గుతలేదు. అర్రే ఎమైందిరా బై అని బాయి మోటర్లు మంచిగజేసే మా సత్తన్నకు ఫోన్‌గల్పిన. ఇట్ల విషయం జెప్పిన్నో లేదో, ఆయన నిమిషాల మీన్నే అచ్చిండు బాయికాడికి. మోటర్‌ను చెక్‌జేసి 'మోటర్ కరాబైంది గాదె రాజిరెడ్డన్నా' అని జెప్పవట్టిండు. కొత్త మోటర్ కొనుక్కరావాల్నంటే ఎంతలేదన్నా ఓ నలభై వేలు గావాలె.. గన్నిగనం పైసలు నా దగ్గర లేకుండె. నా పెద్దల్లుడు టీచర్ నౌఖరి జేత్త డు.. చిన్నల్లుడు బిజినెస్ జేసుకుంటడు. లచ్చ రూపాలు గావాల్నంటే క్షణంల గొడ్తరు వాళ్లు. 'ఛల్ ఇంత బతుకు బతికి అల్లుళ్లను అప్పడుగుతమా' అని ఆలోచిస్తా ఉంటే బ్యాంకుల దాసుకున్న రైతుబంధు, పింఛన్ పైసల్ యాదికొచ్చినయి. ఎంబటే ఇంటిమోకాన వోయిన. కొత్త దోతి సుట్టుకుంటా.. 'లక్ష్మీ.. గా ఏటీఎం కారటియ్యే' అంటే తీసుకొచ్చి జేబుల వెట్టింది. ఏటీఎం కారట వట్టుకొని ఎక్సెల్ బండి మీద కన్నారం వోయిన. కొత్త మోటర్ గావాల్నని దుఖానమాయ్ననడిగితే మొత్తం 35,007 రూపాల లెక్కజెప్పిండు. నిమిషం ఆలోచన జేయకుండా జేబులకెల్లి కారట తీసిచ్చిన. కొత్త మోటర్ ఆటోలొచ్చింది. నేను నా బండిమీదొచ్చిన. గుండ్లపల్లి స్టేజీ రాంగనే ఆటో ఆపి కలరు దుకాన్లకు వోయిన. ఓ శిన్న కలర్ డబ్బా కొనుక్కొచ్చి కొత్త మోటర్ మీద 'జై కేసీఆర్, జై రైతుబంధు, జై ఆసరా పింఛన్' అని రాపిచ్చిన. నేను నియ్యతిగళ్ల మనిషిని. అవును మరి, అన్నం వెట్టినోన్ని అట్టిగనే మర్శిపోతమా?

# హైదరాబాద్ మెట్రోపై కేంద్రం చిన్నచూపు

పట్టణాలకు వలస పెరగడంతో గ్రామీణ ప్రాంతాల కంటే రెట్టింపుగా పట్టణాల్లో జనాభా పెరుగుదల నమోదవుతున్నది. దీంతో దేశంలో 1961 నాటికి 17.97 శాతం ఉన్న అర్బన్ జనాభా 2023 నాటికి 35.87 శాతానికి చేరుకున్నది. 2011 జనాభా లెక్కల ప్రకారం 31.16 శాతంగా ఉన్నది. ఈ నేపథ్యంలో పట్టణాల్లో మౌలిక సదుపాయాల్లో కీలకమైన మంచినీరు, మురుగునీటి వ్యవస్థ, వాటి శుద్ధితో పాటు ప్రధానమైన ప్రజా రవాణా వ్యవస్థకు ఏకైక మార్గం మెట్రో రైల్వే, ఎంఎంటీఎస్, లైట్‌రైల్, మోనోరైల్ వ్యవస్థలను అత్యవసరంగా ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నది. వీటి వల్ల వ్యక్తిగత వాహనాల వాడకం తగ్గుతుంది. ఇంధన పొదుపు, కాలుష్య నివారణ, రోడ్డు ప్రయాణాల వల్ల వచ్చే వాయు కాలుష్య సంబంధిత వ్యాధులు, ఆర్థోపెడిక్ సమస్యల బారిన పడకుండా తక్కువ ఖర్చుతో ప్రయాణికులు గమ్యస్థానానికి చేరుతారు. ఇవి అందరికీ తెలిసిన సత్యాలే. గత నాలుగు దశాబ్దాలుగా కేంద్రంతోపాటు పలు రాష్ట్ర ప్రభుత్వాలు మందకొడిగా వ్యవహరిస్తున్నాయి. దేశంలో సరిపడా రవాణా సౌకర్యం లేక 2050 నాటికి పెరిగే పట్టణ జనాభా 50 శాతం దుర్భర పరిస్థితుల్లోకి వెళ్లే అవకాశం ఉన్నది. దేశంలోని పట్టణాభివృద్ధి, పర్యావరణ, రవాణా రంగనిపుణులు నాలుగు దశాబ్దాల నుంచి విస్తృతంగా అధ్యయనాలు చేసి మెట్రో ప్రాధాన్యం చెప్తున్నప్పటికీ పాలకులు చెవికి ఎక్కించుకోలేదు. పెద్దన్న పాత్ర పోషించి జనాభాకనుగుణంగా దేశంలోని ప్రధాన నగరాల్లో మెట్రో, ర్యాపిడ్ రైల్వే వ్యవస్థను పరిగెత్తించాల్సిన కేంద్రం నత్తనడకన సాగుతున్నది. కొన్ని రాష్ట్రాల పట్ల వివక్ష ప్రవర్తిస్తున్నది. ఈ తరుణంలో దేశంలో అవసరాలకనుగుణంగా ప్రాజెక్టులను నిర్మించాలంటే బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కే.చంద్రశేఖర్రావు చెప్పినట్టు కేంద్ర ప్రభుత్వ పాలనలో గుణాత్మక మార్పు రాకుంటే సాధ్యపడదు. 27 పట్టణాల్లో మెట్రో రైల్వే ఏర్పాటు పలు దశల్లో ఉండగా, 15 నగరాల్లో కేవలం 831 కిలోమీటర్లు మాత్రమే నడుస్తున్నది. మరో 475 కిలోమీటర్లు నిర్మాణంలో ఉండగా 372 కిలోమీటర్ల మేర ప్రాజెక్టులు ఆమోదం పొంది నిర్మాణానికి సిద్ధంగా ఉన్నాయి. నూతనంగా మెట్రో, మెట్రోలైట్, మెట్రోనియో ప్రాజెక్టులను 1056 కిలోమీటర్ల మేర ఏర్పాటుచేసేందుకు ప్రతిపాదనలు పలు దశల్లో ఉన్నాయి. వీటిలో ఏపీలోని విశాఖపట్నం, విజయవాడల్లో మెట్రోరైల్, తెలంగాణలోని వరంగల్ నగరానికి మెట్రోనియో రైలును ప్రతిపాదించారు. 2017లో కేంద్రం తెచ్చిన మెట్రోరైల్ పాలసీ కూడా అమలులో నత్తనడకన నడుస్తున్నది. ఈ తరుణంలో తెలంగాణ, కేరళ, తమిళనాడు, బెంగళూరు, కోల్‌కతా వంటి నగరాల్లో వారి వనరులు, ఆలోచన, ప్రణాళికతో ముందుకువెళ్తూ కేంద్ర సహకారం కోసం అభ్యర్థిస్తున్నాయి. ఇందులో కూడా నిబంధనల పేరుతో రాజకీయ వివక్ష కొనసాగుతున్నది. హైదరాబాద్, కొచ్చి వంటి నగరాలు అలానే ఇబ్బంది పడుతున్నాయి. ఢిల్లీ పరిసర రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనం ద్వారా వచ్చే పొగ కాకుండా విపరీతంగా పెరిగిన వలసలతో పట్టణాలు విస్తరించడంతో లక్షలాది వాహనాలతో కోట్లాది మంది ప్రజానీకం రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో కాలుష్యం గరిష్ఠ స్థాయిని ఢిల్లీ నగరాన్ని ఎప్పుడో తాకేసింది. ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్‌ను మెట్రోమ్యాన్ శ్రీధరన్ అధ్వర్యంలో ఏర్పాటుచేసి 1998లో నిర్మాణం ప్రారంభించారు. 2002 నాటికి మొదటిలైన్ 34 కిలోమీటర్ల మేర పూర్తిగా భూగర్భంలో నిర్మించి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. శ్రీధరన్ పట్టుదల వల్ల కార్యదక్షతకు తోడు సుప్రీంకోర్టు న్యాయమూర్తి కుల్‌దీప్ సింగ్ కాలుష్య నివారణకు సీఎన్‌జీ బస్సులను ఏర్పాటుచేశారు. దీంతోపాటు మెట్రో నిర్మాణానికి సహకరించాలని పలు ఆదేశాల ఫలితంగా నేడు 390 కిలోమీటర్ల మేర పూర్తయింది. ఢిల్లీ 'ఫరీదాబాద్', 'నోయిడా' 'గురుగాం' మధ్య రోజుకు 52 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం.. హైదరాబాద్ జనాభా 5వ స్థానంలో (68.09 లక్షలు) ఉండగా నేడు దాదాపు 1.16 కోట్లకు చేరుకున్నది. జాతీయ జనాభా మిషన్, కేంద్ర ఆరోగ్యశాఖ 2023 చివరికి 1.8 కోట్ల మంది హైదరాబాద్‌లో నివసిస్తారని, ఈ సంఖ్య 2036 నాటికి 57.3 శాతానికి చేరి మొత్తం 2.3 కోట్ల జనాభా అవుతుందని పేర్కొన్నది. ఇప్పటికే జాతీయ, పట్టణ జనాభా సగటు కంటే 12.5 శాతం ఎక్కువ కాగా, అది 2036 నాటికి 18.3 శాతానికి పెరుగుతుందని తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కింద బీహెచ్‌ఈఎల్ నుంచి లక్డీకాపుల్, మియాపూర్-మైత్రినగర్ 31 కిలోమీటర్లు 9,549 కోట్లతో కేంద్రానికి 2022 అక్టోబర్‌లో ప్రతిపాదనలు పంపగా డిసెంబర్‌లో తిరుగు టపాలో 14 అంశాల్లో కొర్రీలు పెడుతూ వెనుకకు పంపింది. మంత్రి కేటీఆర్ స్వయంగా వివరించేందుకు సమయం కోరగా ఆరు నెలల తర్వాత ఇటీవల కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి హర్దీప్‌సింగ్ అవకాశం కల్పించారు. వాస్తవానికి జనాభా, ఆర్థిక పరిస్థితులు ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలి. వాటితో పాటే (పీహెచ్‌పీడీటీ) పీక్ అవర్ పీక్ డైరెక్షన్ ట్రాఫిక్ 4,309గా ఉన్నదని, ఇది చాలద న్నారు. కానీ, నగరంలో పెరుగుతున్న వాయు కాలుష్యం, ట్రాఫిక్ రద్దీతోపాటు 2023 నాటికి పెరిగే జనసాంద్రత తీసుకుంటే అది 6 వేలకు పైగా వస్తుంది. కేంద్రం ఐదారు వేల లోపు పీహెచ్‌పీడీటీ ఉన్న నగరాలు, పుణే, సూరత్ యూపీలోని పలు నగరాలకు మెట్రో సహాయం అందజేసింది. హైదరాబాద్ తొలిదశ నాటికి ఉన్న మెట్రో పాలసీ ప్రకారం.. కేంద్రం 25 శాతం నుంచి 50 శాతం వరకు గ్రాంట్ ఈక్విటీ రూపంలో సహాయం అందించే అవకాశం ఉన్నది. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు స్వప్రయోజనాలకు పెద్దపీట వేసి వీజీఎఫ్ (వయబులిటీ గ్యాప్ ఫండ్) కేవలం 10 శాతానికి ఒప్పుకున్నది. మెట్రో వారి సొంత మనుషుల చేతిలో ఉండేందుకు పీపీపీకి వెళ్లింది. టెండర్లలో మతలబు జరగటం వల్ల మైటాస్ ప్రాజెక్టు దక్కిందని ప్రచారం. మైటాస్ కంపెనీ దివాలా తీయడంతో తిరిగి టెండర్లు పిలవగా ఎల్అండ్‌టీ సంస్థ దక్కించుకున్నది. పూర్తిస్థాయిలో గాడినపెట్టి పూర్తిచేయడానికి తెలంగాణ సాధించిన కేసీఆర్ ప్రభుత్వానికి ఆరేండ్ల సమయం పట్టింది. పైగా అధిక వడ్డీల భారం, ప్రాజెక్టు వ్యయం 14,156 కోట్ల నుంచి దాదాపు 18,000 కోట్లకు చేరింది. కేంద్ర ప్రభుత్వం పెరిగిన ప్రాజెక్టు వ్యయంలో 10 శాతం అంటే 1800 కోట్లు ఇవ్వలేదు. కాగా, గతంలో మిగిలిన బకాయి అంటే ఇచ్చిన 1,204 కోట్లలో మిగిలిన 254 కోట్లు ఇస్తే బ్యాంకుల్లో వెసులుబాటు కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఎంత మొత్తుకున్నప్పటికీ కేంద్రం నేటికీ స్పందించడం లేదు. ఇది పూర్తిగా రాజకీయంతో కూడిన ఆశ్రిత పక్షపాతమనే చెప్పాలి. కోటి జనాభా ఉన్న హైదరాబాద్‌లో మెట్రో ఫేజ్-2 మంజూరు చేసి 50 శాతం కేంద్రం భరించడానికి మనసు రావటం లేదు. అదే మిగిలిన 17 నగరాల్లో మెట్రో ప్రాజెక్టులకు 2023 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.20,385.62 కోట్లు గ్రాంటుగా ఇచ్చి, ఆర్ఆర్‌టీఎస్ ప్రాజెక్టును నేషనల్ క్యాపిటల్ రీజియన్ పేరుతో ఢిల్లీతో పాటు సమీప రాష్ట్రాల్లోని నగరాలకు రూ.23,450 కోట్లు మంజూరు చేసింది. అంతేకాదు జనాభాపరంగా 2011, 2023 లెక్కల ప్రకారం 10 నుంచి 25 స్థానాల్లో ఉన్న భోపాల్, పాట్నాతో పాటు గుజరాత్‌లోని వడోదరా, సూరత్, యూపీకి అత్యధికంగా కాన్పుర్, లక్నో, ఆగ్రా, మీరట్, గోరఖ్‌పూర్‌లకు మెట్రో ప్రాజెక్టులు మంజూరు చేయడంతోపాటు నిధులు దండిగా ఇస్తున్నది. దేశవ్యాప్తంగా మెట్రోలను పరిశీలిస్తే మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం పలు నగరాల్లోని మెట్రో రెల్వేలకు 2014 నుంచి 2023 వరకు గ్రాంట్లు, ఈక్వి టీ, డేటా సర్దుబాటులో జరిగిన కేటాయింపులు ఆర్టీఐ ద్వారా కోరగా అవి ఈ కిందివిధంగా ఉన్నాయి. ఢిల్లీ (అన్ని దశలు) రూ.31,153 కోట్లు, రూ.చెన్నై 8,81 9 కోట్లు, బెంగళూరు రూ.18,233 కోట్లు, ముంబై రూ.16,662 కోట్లు, కలకత్తా రూ.710 కోట్లు, కొచ్చి రూ.2,328 కోట్లు, నాగపూర్ రూ.6076 కోట్లు, లక్నో రూ.4,802 కోట్లు, అహ్మదాబాద్ రూ.9314 కోట్లు, పూణే రూ.7785 కోట్లు, నోయిడా రూ.970 కోట్లు, భోపాల్ రూ.890 కోట్లు, ఇండోర్ రూ.609 కోట్లు, పాట్నా రూ.700 కోట్లు, కాన్పుర్ రూ.4,382 కోట్లు, ఆగ్రా 2,264 కోట్లు, సూరత్ రూ.2,436 కోట్లు, ఢిల్లీ 'ఘజియాబాద్' మీరట్ (ఆర్ఆర్‌టీఎస్) రూ.12.593 కోట్లు గతేడాది వరకు కేంద్రం విడుదల చేసింది. ఇక 2023-24 బడ్జెట్‌లో కూడా హైదరాబాద్‌కు చోటులేదు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్‌లోని చిన్న నగరాలకు అధిక నిధులు మంజూరయ్యాయి. అవి ఢిల్లీ రూ.2,285 కోట్లు, బెంగళూరు రూ.3522 కోట్లు, ముంబై రూ.2398 కోట్లు, నాగపూర్ రూ.1,199 కోట్లు, అహ్మదాబాద్ రూ.628 కోట్లు, పూణె రూ.60 కోట్లు, భోపాల్ రూ.1,240 కోట్లు, ఇండోర్ రూ.1,134 కోట్లు, పాట్నా రూ.1,479 కోట్లు, కాన్పుర్ రూ.1,736 కోట్లు, ఆగ్రా రూ.1,309 కోట్లు, సూరత్ రూ.2,264 కోట్లు, కొచ్చి రూ.264 కోట్లు, ఢిల్లీ ఘజియాబాద్ మీరట్ (ఆర్ఆర్‌టీఎస్) 3,596 కోట్లు కేటాయించారు. దేశవ్యాప్తంగా అధిక శాతం జనాభా ఎక్కడ నివసిస్తుందో అక్కడ మౌలిక వసతులు ప్రత్యేకించి రవాణా విషయంలో కేంద్రం ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి. నూతన ప్రాజెక్టుల ఆవిష్కరణలతో రాష్ట్రాలకు ఊతమివ్వాలే కానీ పక్షపాతం చూపెట్టకూడదు బీజేపీ అగ్రనేతలు అటల్ బిహారీ వాజపేయి, అద్వానీల మాటల్లో చెప్పాలంటే%ౌ% దేశ సమైక్యత, సమాజం పట్ల సమదృష్టి భావనను నేటి బీజేపీ పాలకులు అలవరచుకుంటే మంచిదనే భావన దేశ ప్రజానీకంలో నెలకొన్నది. ఈ పరిణామాలను గమనించిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మెట్రోను రూ.5,688 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపట్టేందుకు నిర్ణయించి టెండర్లు పిలిచి పని ప్రారంభించారు. దీనికి సైతం కేంద్రం సహాయం చేయకపోగా, సాంకేతిక అనుమతులు ఇచ్చేందుకు జాప్యం చేస్తున్నది. నలుదిశలా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరాన్ని మరిన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు ప్రత్యేకించి విమాశ్రయం నుంచి తుక్కుగూడ-కందుకూరు వరకు, ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు కొత్త ప్రతిపాదనలతో పాటు జేఎన్‌టీయూ, హైటెక్‌సిటీకి మధ్యలో మోనోరైల్, సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వరకు స్కైవాక్‌ల నిర్మాణానికి ప్రతిపాదించడం హర్షించదగిన విషయం. దేశవ్యాప్తంగా అధిక శాతం జనాభా ఎక్కడ నివసిస్తుందో అక్కడ మౌలిక వసతులు ప్రత్యేకించి రవాణా విషయంలో కేంద్రం ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి. నూతన ప్రాజెక్టుల ఆవిష్కరణలతో రాష్ట్రాలకు ఊతమివ్వాలే కానీ పక్షపాతం చూపెట్టకూడదు బీజేపీ అగ్రనేతలు అటల్ బిహారీ వాజపేయి, అద్వానీల మాటల్లో చెప్పాలంటే దేశ సమైక్యత, సమాజం పట్ల సమదృష్టి భావనను నేటి బీజేపీ పాలకులు అలవరచుకుంటే మంచిదనే భావన దేశ ప్రజానీకంలో నెలకొన్నది.



# సూఫీవై సాగిపో...

దుఃఖాశ్రువులు రాలేవేళ
జీవితాన్ని దోసిళ్లలోకి తీసుకొని చూడు
అందులో నీ ముఖమూ
నీ పూర్వీకుల ప్రతిబింబాలు
కనిపిస్తూ పలకరిస్తుంటాయి
నిజానికి నువ్వు జీవిస్తున్నదంతా
నీకంటే ముందు జీవించిన వాళ్లదే
నిన్ను నువ్వు మోసం చేసుకుంటూనే
గతాలను తుడిపేసుకుంటూ
కలల బేహారివై
వాయిదాల పద్ధతిలో అంతరిస్తుంటావు
గాయాల దగ్గరే
నువ్వు గడ్డకట్టిపోతే
ప్రవహించే నదిగా మారలేవు
మరిన్ని దుఃఖాలను మోయలేవు
అందుకే నువ్వు చేపలా
కన్ను తెరచి నిద్ర నటిస్తుంటావు
మృత్యువు నీ ముందు
ప్రత్యక్షమైనప్పుడల్లాజి
మళ్లీ నువ్వు కొత్త ఏడుపు
లంకించుకుంటావు
కొత్తగా నటిస్తుంటావు
చుట్టూ ఉన్నవాళ్లకు
తలాపిడికెడు ఓదార్పు మట్టిని
పంచిపెడుతుంటావు
ఇదంతా నిత్యనాటకమని తెలిసినా సరే
కొత్త కొత్త వ్యామోహాలను
పెంచుకుంటూనే ఉంటావు
కోరికలే దుఃఖాలకు కారణమని తెలిసినా
కొత్త కోరికలేవో కోరుకుంటూనే ఉంటావు
గతాల గాయాలను
వర్తమానాల లేపనాలతో



ఏ మాత్రమూ నయం చేసుకోలేవు
గతాన్ని నిర్మించలేవు
భవిష్యత్తునైనా
ఏడుపు లేని వెన్నెల నవ్వుతో నిర్మించుకో...
నలుగురు నడవని దారిలో
సూఫీగానైనా సాగిపో...

**పసునూరి రవీందర్**

## స్పందన కార్యక్రమంలో జర్నలిస్టులపై స్పందన కరువు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 10(ప్రజాపాలన ప్రతినిధి) :పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో వందల సంఖ్యలో అర్జీ దారులు వచ్చి వారి సమస్యలను పై వినతి పత్రాలు పలనాడు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీకి అందజేస్తున్నారు, వాటన్నిటిని సేకరించి ప్రజలకు అటు ప్రభుత్వానికి అందించే జర్నలిస్టులకు మాత్రం స్పందన కార్యక్రమంలో వారిపై స్పందన కరువైంది కారణం జిల్లా కార్యాలయాలలో మీడియా వారికంటూ ఒక ప్రత్యేక స్థలం కేటాయించకపోవడం, పొరపాటున వర్షం వస్తే తడుస్తూనే చెట్ల కింద ఉండి బాధితుల నుండి వివరాలు సేకరించు కోవలసిన దుస్థితి ఏర్పడింది, డి పి ఆర్ ఓ కార్యాలయ సిబ్బంది కూడా జర్నలిస్టుల సౌకర్యాలపై స్పందించకపోవడం పట్ల పలువురు జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, నూతనంగా ఏర్పడ్డ జిల్లాకి కలెక్టర్ ఎస్పీ తదితర జిల్లా అధికారులు ప్రజల సమస్యల పట్ల తక్షణమే స్పందించి వారికి సేవలందిస్తున్నారు ఈ విషయాలను అటు ప్రజలకు గాని ఇటు ప్రజా ప్రతినిధులకు గాని చేరవేయవలసిన బాధ్యతను తమపై మోపుకున్న జర్నలిస్టులు ఈ కార్యాలయాల్లో పడరాని పాట్లు పడుతున్నారు కనీస వసతులైన మంచినీరు కూర్చోవడానికి కుర్చీలు వంటి సదుపాయాలు లేక నానా ఇబ్బందులకు గురవుతున్నారు ఇప్పటికైనా కలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించి ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే పత్రికా రంగంలోని పత్రికా సిబ్బందికి కనీస సౌకర్యాలు కల్పించాలని పాత్రికేయులు కోరుతున్నారు

## ఆకాంక్ష జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి: విద్యార్థి సంఘాల డిమాండ్



నంద్యాల ప్రజాపాలన ప్రతినిధి : ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి వేము ఇంతే వసూలు చేసేది అని పెట్రేగిపోతున్న ఆకాంక్ష కళాశాల యాజమాన్యం డైరెక్టర్ కొండారెడ్డి జిల్లా స్పందన కార్యక్రమంలో డిఆర్ఓ పుల్లయ్య గారికి వినతిపత్రం అందజేసిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి,యువజన సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ స్థానిక నంద్యాల జిల్లా నగరంలో,వై.యస్.ఆర్ సెంటినరీ హాల్ నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డిఆర్ఓ పుల్లయ్య గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి,యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకిరి రామచంద్రుడు ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర నాయకులు వేణుమాధవ్ రెడ్డిలి వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా వెంకటేశ్వరపురం గ్రామ సమీపంలో ఉన్న ఆకాంక్ష జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విచ్చలవిడిగా నీట్,జే.ఈ.ఈ,ఎంసెట్ లాంటి పేర్లు పెట్టి లక్షల రూపాయల వరకు ఫిజులు వసూలు చేస్తూ,హాస్టల్ పర్మిషన్ లు లేకుండ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా,అధిక ఫిజులు వసూలు చేస్తున్నారని వారు అన్నారు ఇంటర్ బోర్డు అధికారులు మామూళ్ల మత్తులో పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వినోద్, రమేష్, పవన్, పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అర్హత కలిగిన లబ్ది దారులకు పత్రాలను పంపిణీ



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూలై 10: బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం పాత నంధాయా పాలెం గ్రామం లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని కొత్త నందాయ పాలెం గ్రామం లోని అర్హత కలిగిన లబ్ది దారులకు పత్రాలను పంపిణీ చేస్తున్న బాపట్ల జిల్లా DPO దాసరి రాంబాబు, బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు, కొత్త నందాయ పాలెం సర్పంచ్ ఆట్ల వేంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి మరియు ఉపసర్పంచ్ వెంకట రెడ్డి. జగనన్న సురక్ష సభలో ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ తనకు భారీ మెజారిటీ ఇచ్చి దేశ చరిత్ర లోనే 151 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చిన ప్రజలకు ఇంకా ఇంకా సేవ చేయాలనే ఆరాటం లో నుండి పుట్టిన అత్యత్భుతమైన పథకమే జగనన్న సురక్ష అని తెలియ జేశారు. 2019 లో జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి దాకా ఈ నాలుగు సంవత్సరాలలో ఈ ఒక్క సచివాలయం పరిధిలోని ప్రజలకు షుమారుగా 13 కోట్ల రూపాయలను పలు రకాల పథకాల ద్వారా అందించటం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. ప్రజలకు పారదర్శక పరిపాలన అందిస్తూ... అటు అధికారులను, ప్రజా ప్రతినిధులను ప్రజల వద్దకే పంపిస్తున్న ప్రజా సేవకుడైన జగన్ మోహన్ రెడ్డి గారు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వటం మన రాష్ట్ర ప్రజల అదృష్టం అని తెలియ జేశారు. భవిష్యత్తు తరాలు ఇంకా బాగుండాలంటే మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి గారి నే ఆసీర్వదించాలని ఎంపీటీసీ తాంద్ర కోరారు. కార్యక్రమంలో పాత నందాయ పాలెం సర్పంచ్ కావూరి చిట్టెమ్మ, డిప్యూటీ తహసీల్దార్, మండల పరిషత్ సూపరింటెండెంట్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు మరియు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్పందన అర్జీలను వేగవంతంగా పరిష్కరించండి..!

## జిల్లా అధికారులకు సూచించిన జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్..!



మచిలీపట్నం, జులై 10 ప్రజాపాలన: స్పందన అర్జీల పట్ల ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ కిషోర్ లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి పలు ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించారు. సంబంధిత అధికారులను పిలిచి అర్జీల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికార యంత్రాంగం స్వీకరించిన అర్జీలలో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి.

గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు హరీష్ తదితరులు మాట్లాడుతూ తాము గన్నవరంలోని బీసీ వసతి గృహం లో ప్రస్తుతం ఉంటున్నామని ఆ వసతి గృహం శిథిలావస్థలో ఉన్నందున తక్షణమే ఖాళీ చేయాలని చెప్పారని తమలాంటి పేదరికంలో ఉన్న కుటుంబాలు ప్రైవేటు వసతి గృహాల్లో ఉండాలంటే చాలా కష్టమని తమకు ప్రత్యామ్నాయంగా వసతి కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేశారు. గుడివాడ మండలం మోటూరు గ్రామ రైతులు కే నాగరాజు తదితరులు మాట్లాడుతూ రీ సర్వే నంబరు 320/1లోని బుక్కావారి చెరువు ఆనుకుని ఉన్న పంచాయతీకి సంబంధించిన భూమిని కొందరు ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండా చెరువును త్రవ్వి అక్రమంగా మట్టి అమ్ముకుంటున్నారని ప్రక్క పొలాల రైతులమైన తాము స్థానిక తహసిల్దారు, పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లిన ఫిర్యాదులు తీసుకోకుండా తమను ఇబ్బంది పెడుతున్నారని, ఆక్రమించిన చెరువు పైన ఉప్పునీరు బోరు వేసి చెరువులో నీరు పట్టి రొయ్యల సాగు చేసేందుకు సిద్ధమయ్యారని దీంతో పక్కనున్న 70 ఎకరాల రైతుల భూములు చవుడుగా మారి పంటలు పండే అవకాశం లేకుండా పోతుందని ప్రజలు త్రాగే మంచినీళ్లు మురికినీరుగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ అర్జీని అందజేశారు. మోపిదేవి మండలం పెదకల్లేపల్లి గ్రామం వైఎస్ఆర్ కాలనీ కాపురస్తులు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు రెండు సెంట్లు భూమి ఇచ్చిందని, తమ నివాసం వెనుక వైపు మాగాణి పొలం గల ఏ. పాండు, గోళ్ళ వెంకటేశ్వరరావు తమ గృహాల పునాదులకు ఇబ్బంది కలిగే విధంగా బోది తవ్వారని ఇదివరకు బోది లు లేవని ఆ పంట బోది ని పూడ్పించి తమకు నష్టం కలగకుండా చూడాలని విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ స్పందన అర్జీల పట్ల సానుకూలంగా స్పందించి సకాలంలో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జ్యోతిబసు, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, డిపిఓ నాగేశ్వర్ నాయక్, డీఎస్ఓ పార్వతి, ముడా విసి రాజ్యాలక్ష్మి, డిఎంహెచ్వో డాక్టర్ గీతా బాయి, డిఈఓ తాహేరా సుల్తానా, జిల్లా ఉద్యాన అధికారి జె .జ్యోతి, జిల్లా ఎంఐపి అధికారి విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పద్మావతి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి శ్రీనివాస్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులపై విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయమందిస్తాం: జిల్లా ఎస్పీ పి జాషువా



మచిలీపట్నం, టౌన్ జులై 10 ప్రజాపాలన: సమస్య ఏదైనా చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి, పరిష్కారం అందించడానికి కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళల సంసిద్ధంగా ఉంటుందని, సమస్య గూర్చి దిగులు పడకుండా ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ జాషువా అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, వారి ఫిర్యాదును సానుకూలంగా విని, నిర్ణీత సమయం లోపల చట్టపరిధిలో పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ.స్వీకరించిన పిటిషన్లు గుడ్లవల్లేరు మండలం పురిటిపాడు గ్రామానికి చెందిన రాజుల పార్టీ విజయలక్ష్మి అనే ఆమె తనకు ఇద్దరు కుమారులు ఉన్నట్లు వారికి పెళ్లిళ్లు జరిపించినట్లు, తన చిన్న కుమారుడు తాపీ పనులు చేసుకుని జీవించుచున్నట్లు, తాపీ పని చేసే సమయంలో గుమ్మడి స్వాతి అనే ఆమె కూడా వారితో కలిసి అక్కడ పని చేసినట్లు, ఒకరోజు స్వాతి అనే ఆమె తనకు ఫోన్ పే అకౌంట్ లేనందున తనకు తన బంధువులు డబ్బులు ఫిర్యాది చిన్న కుమారుడి ఎకౌంటుకు పంపించినట్లు ఆ డబ్బులు అవసరమని తీసుకురమ్మని కోరి తన చిన్న కుమారుడి ఫోన్ తీసుకుని అందులో ఉన్న ఫోన్ నెంబర్లు దొంగలించినట్లు, గత నెల రోజులుగా స్వాతి అనే ఆమె తనకు డబ్బులు ఇవ్వాలని లేనియెడల వారి బంధువులకు ఫోన్ చేసి ఫిర్యాది కుమారుడి పరువు తీస్తానని బెదిరించినట్లు ప్రస్తుతం ఆమె కుమారుడు పనికి కూడా వెళ్లాలంటే భయపడుతున్నట్లు కావున స్వాతి మరియు ఆమెకు సహాయం చేస్తున్న శైలజ అనే మరో ఆమెపై చర్యలు తీసుకుని వారి నుండి కాపాడాల్సిందిగా కోరుతూ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. మచిలీపట్నం గాంధీనగర్ కు చెందిన శ్రావణం కుసుమకుమారి అనే ఆమె తనకు ఇద్దరు మగ పిల్లలు మరియు ఒక కుమార్తె సంతానం ఉన్నట్లు, అందరికీ వివాహాలు జరిపించినట్లు, ఫిర్యాది చిన్న కుమారుడైన శ్రావణం సురేష్ కుమార్ మరియు అతని భార్య శ్రావణ సీతారావమ్మ ఫిర్యాదితో కలిసి వారి ఇంటిలో నివాసం ఉంటున్నట్లు, ఫిర్యాది చిన్న కుమారుడు మరియు కోడలు కలిసి ఆమెను మానసికంగా మరియు శారీరికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు, ఇంటి దస్తావేజులు లాక్కొని వాటిని దాచి పెట్టి ఇవ్వడం లేదని, ఆమెకు రావలసిన అద్దె డబ్బులు కూడా ఆమెకు ఇవ్వకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోమంటూ ఆమెకు మనశాంతి లేకుండా తిండి పెట్టకుండా అనేక బాధలకు గురి చేస్తున్నట్లు, ఫిర్యాది కోడలి తండ్రి అయిన మేక మోహన్ రావు కూడా వారికి ప్రోత్సహిస్తూ ఫిర్యాది బయటికి వస్తే కారుతో బుద్ధి చెప్పమని సలహా ఇస్తున్నట్లు, కావున ఫిర్యాదు కుమారుడిని ఆమె ఇంటి నుండి ఖాళీ చేయించి ఆమె ఇంటి కాగితాలను ఇప్పించవలసిందిగా కోరుతూ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

## ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన జిల్లా అధికారులు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూలై 10: ఆనందపురం 10బీ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పండించే పంటలకు మంచి గిరాకీ ఉంటుందని ప్రకృతి వ్యవసా య రీజనల్ అధికారి కృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం పాలవలస గ్రామంలో కంపాక్ట్ బ్లాక్ ను రీజనల్ ,జిల్లా అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతు పొలాలను సందర్శించి రైతులను కొన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. మద్ది లక్ష్మి అనే మహిళా రైతు పొలం సందర్శించి ద్రావజీవామృతం పారించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెటింగ్ కోసం సలహాలు, సూచనలు వివరించారు. బంగారమ్మ అనే మహిళ బొప్పాయి తోట ను పరిశీలించి బొప్పాయి లో అంతరపంటలు వేయాలని సూచించారు. ప్రధాన పంట తో పాటు ఎర పంటలు ,అంతర పంటలు, కంచె పంటలు వేయాలని రైతులకు సూచించారు. డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్ రావు రామయ్యమ్మా పొలంలో ద్రావజీవామృతం కొరకు సిమ్మెంట్ నందలు ఏర్పాటును పరిశీలించారు. మిగతా రైతులు అందరికి ఇదే విదంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంలో పండించే కూరగాయలను ఆకుకూరలకు మార్కెట్లో మంచి గిరాకీ ఉంది తెలిపారు. ఈ కార్యక్రమానికి నేచురల్ ఫార్మింగ్ అసోసియేట్ చక్రవర్తి యూనిట్ ఇంచార్జి రామారావు ,ఐ సి ఆర్ పి ఎస్ నాగమని ,సాయి లక్ష్మీ పాల్గొన్నారు

## బిసి గర్ల్స్ హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి:ఆదోని పట్టణంలో ఉన్నటువంటి బిసి గర్ల్స్ విద్యార్థులకు సమస్యలు పరిష్కరించాలని ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భరత్, శ్రీనివాసులు మాట్లాడుతూ బీసీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు ఉడికి ఉడికిన అన్నం విద్యార్థులకు పెడుతున్నారు అదేవిధంగా హాస్టల్లో మెనూ కూడా పాటించడం లేదు అధికారులు వెంటనే స్పందించి వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా విద్యార్థులతో పనులు చేపిచ్చిన వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నావ్ అదేవిధంగా కనీసం నాలుగు రోజుల నుంచి కరెంటు లేక అనేక ఇబ్బంది పడుతున్న కూడా వార్డెన్ స్పందించకపోవడం దురదృష్టకరం ఇప్పటికైనా హాస్టల్లో లైట్లు ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులు డిమాండ్ చేస్తున్నావ్ అదేవిధంగా బిసి హాస్టల్ కు సంత భవనం ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రతినెల మెడికల్ క్యాంప్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం ఇప్పటికైనా అధికారులు స్పందించి బీసీ గర్ల్స్ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సబ్ కలెక్టర్ కార్యాలయం కి దిగ్బందిస్తాం ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్ , నాగరాజు రామస్వామి,గౌస్ , సంయుక్త , నాగవేణి, రూప రోజా విద్యార్థులు పాల్గొన్నారు

## రొంపిచర్ల మండలంలో నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ముస్లిం నేతల పర్యటన



పల్నాడు జిల్లా రూరల్. రొంపిచర్ల మండలం .జూలై 10 (ప్రజాపాలన ప్రతినిధి): రొంపిచర్ల మండలంలోని సంతాగుడిపాడు,అలవాల,విప్పర్ల, విప్పర్లపల్లి,రొంపిచర్ల తదితర గ్రామాల్లో నరసరావుపేట నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు పర్యటించి ముస్లింల ఆత్మీయ సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరవ్వాలని ముస్లింలకు తెలిపారు. ముస్లిం సమాజం పై కక్ష కట్టి ముస్లింల సంక్షేమ పథకాలను ఎత్తివేసి,వైసీపీ అవినీతి,అక్రమాలను ప్రశ్నించిన ముస్లిం మైనార్టీ నాయకుల పై వైసీపీ నాయకులు భౌతిక దాడులు చేస్తున్నారన్నారని,హత్యలు చేయిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ ఏర్పడ్డాక ముస్లిం మైనార్టీ నేతలే లక్ష్యంగా వైసీపీ నాయకులు దాడులకు తెగబడుతున్నారన్నారు. ముస్లిం సమాజం పై కక్ష కట్టిన జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ఆత్మీయ సమావేశం వేదిక కావాలంటే వేలాది సంఖ్యలో పాల్గొని మైనార్టీల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా పని చేసిన తెలుగుదేశం పార్టీకి సంఘీభావం తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నన్ షరీఫ్,షేక్ మాబు,షేక్ రఫీ,షేక్ ఉమ్మర్,షేక్ ఖలీల్,షేక్ రసూల్,షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## బస్సు యాత్రను విజయవంతం చేయాలి



నరసాపురం, జూలై 10 (ప్రజాపాలన ప్రతినిధి) :ఈ నెల 15వ తేదీన నరసాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్రను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పిలుపునిచ్చారు. స్థానిక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలతో సోమవారం నిర్వహించిన సమావేశంలో పొత్తూరి రామరాజు మాట్లాడుతూ ఈనెల 15 వ తేదీన నియోజకవర్గంలో జరగనున్న బస్సు యాత్రకు సంబంధించిన విధివిధానాలను పార్టీ శ్రేణులకు వివరించారు. బస్సు యాత్ర పట్టణంలోని అంబేద్కర్ సెంటరు నుండి పాతబజారు మీదుగా మిషన్ హైస్కూల్ రోడ్, గవర్నమెంట్ హాస్పిటల్, రుస్తుంబాద టాయ్ సిటీ నుండి హైవే మీదకు చేరుకుని మొగల్తూరు వరకు ఈ బస్సు యాత్ర కొనసాగుతుందని మొగల్తూరులో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని ఈ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ర్యాలీగా చేరుకొని పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, పార్టీ నరసాపురం, మొగల్తూరు మండలాల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు, గుబ్బల నాగరాజు, పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, వివిధ అనుబంధ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ పథకాన్ని రద్దు చేయడం అవివేకం... పులివర్తి సుధారెడ్డి



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ప్రజాపాలన న్యూస్: పేదల కడుపు నింపేందుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో అన్నా క్యాంటీన్ పథకాన్ని తీసుకురావడం జరిగిందని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గారి సతీమణి పులివర్తి సుధారెడ్డి గారు అన్నారు. సోమవారం చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని గారి ఆదేశాలతో ప్రతి సోమవారం పాకాల సంతలో నిర్వహించే అన్న క్యాంటీన్ ద్వారా రైతులకు, రైతు కూలీలకు, ప్రజలకు భోజన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఐదు రూపాయలకే పేదల కడుపు నింపుతున్న "అన్నా క్యాంటీన్స్ పథకాన్ని రద్దు చేయడం అవివేకమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్నా క్యాంటీన్ పథకం కొనసాగిస్తారని పులివర్తి సుధారెడ్డి గారు పేర్కొన్నారు. సోమవారం అన్నా క్యాంటీన్ నిర్వహించి ఉచిత భోజన సౌకర్యం కలిగించిన ఇరంగారి పల్లి పంచాయతీ, పాలినేని వారి పల్లి కి చెందిన శ్రీ టి. ఎమ్. ప్రవీణ్ ని పులివర్తి సుధా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెటలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9 ఏళ్ల మోడీ ప్రభుత్వంలో చేసిన కార్యక్రమాలపై కర పత్రాన్ని అందిస్తున్న బిజెపి కన్వీనర్ తొర్లికొండ సీతా రామయ్య



నందిగామ జులై 10 ప్రజాపాలన ప్రతినిధి పట్టణ భా రతీయ జనతా పార్టీ వారి ఆధ్వర్యంలో మయూరి ఏ రియాలో నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సుపరి పాలన సందర్భంగా కన్వీనర్ తొర్లికొండ సీతారామ య్య ప్రతి ఇంటికి కరపత్రాన్ని అందజేసి కేంద్ర ప్రభు త్వం నుండి వచ్చేటువంటి పథకాలను తెలియజేశా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రా ష్ట్రంలో సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలంటే ఒక ట్రక్కు ఇసుకను ఐదువేల రూపాయలు పెట్టి కొ నుక్కో వాల్సి వస్తుంది కానీ నాయకులు మాత్రం ఇ తర రా ష్ట్రాలకు ఇసుకను తరలించి కోటానుకోట్లు సంపా దించుకుంటున్నారు పేదవాని పరిస్థితి మాత్రం ఎప్పు డూ ఒకే లాగానే ఉంటుందని అన్నారు ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి బోనం రామిరెడ్డి యువ మో ర్చా అధ్యక్షుడు. శరత్. నరసరాజు సాయినాథరెడ్డి వెంకటేశు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే స్మశాన వాటిక పనులు



నరసాపురం, జూలై 10 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం మండలం సరిపల్లి గ్రామంలో ఎంపీ లాడ్స్ నిధులు పది లక్షల రూపాయలతో స్మశాన వాటిక అభివృద్ధి పనుల నిమిత్తం అంచనాలు, సాధ్యత నివేదిక తయారుచేసి అందజేయాలని మాత్రమే జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తమను ఆదేశించారని ఎంపీ లాడ్స్ నిధుల నుండి 2022-23 సంవత్సరానికి గాను సరిపల్లి గ్రామంలో ఏవిధమైన పని మంజూరు కాలేదని పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. దుర్గా రామస్వామి ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. సరిపల్లి గ్రామంలో స్మశాన వాటిక అభివృద్ధి పనులు నిమిత్తం ఇప్పటికే 2020-21 సంవత్సరానికి గాను ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 14 లక్షల రూపాయలు మంజూరు కాబడి ఉన్నాయని దీనిపై తగుచర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందని ఈ విషయంలో తాము ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల మేరకు మాత్రమే చర్యలు తీసుకోవడం జరుగుతుందని దీనిపై ఎవరి ప్రలోభాలకు లోనుకామని ఆయన తెలిపారు.

### వెంకట సుబ్బారావుకి హెూమ్ గార్డ్స్ వన్డే కాంట్రిబ్యూషన్ చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ పి.జాషువా



మచిలీపట్నం, టౌన్ జూలై 10 ప్రజాపాలన: కృష్ణాజిల్లా హెూంగార్డ్స్ విభాగం నందు విధులు నిర్వర్తిస్తూ 01/06/2023 వ తేదీ పదవి విరమణ పొందిన హెూంగార్డ్ టి .వెంకట సుబ్బారావు కి రూ. 3,86,950/- లు హెూంగార్డ్స్ వన్డే కాంట్రిబ్యూషన్ చెక్కును జిల్లా ఎస్పీ పి.జాషువా జిల్లా పోలీసు కార్యాలయం నందు అందించి ఆయనను అభినందించారు.ఎస్పీ మాట్లాడుతూ భవిష్యత్తులో మీకు ఎలాంటి సమస్య వచ్చినా, ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా తమకు తెలుపుకోవచ్చని, పదవీ విరమణ పొందినప్పటికీ మీరు పోలీస్ కుటుంబ సభ్యులేనని, పోలీస్ శాఖ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## అభివృద్ధిని అడ్డుకొని చరిత్ర హీనుడు కావద్దు: మాజీ ఎమ్మెల్యే బండారు





నరసాపురం, జూలై 10 (ప్రజాపాలన ప్రతినిధి) :నియోజకవర్గంలో అభివృద్ధిని అడ్డుకొని ప్రజల దృష్టిలో చరిత్రహీనుడిగా మారొద్దని స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజుకు మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు హితవు పలికారు. నియోజకవర్గంలో ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు జరగకుండా ఆడ్డుకోవడం, ప్రజల సమస్యలు, అభివృద్ధిపై మూర?ంగా వ్యవహరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు తీరును నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు సోమవారం పార్టీ నాయకులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ ఎం. సూర్యతేజను కలిసి ఎంపి లాడ్స్ నిధులను ఎమ్మెల్యే ఆపడంపై వినతిపత్రం అందజేశారు. రైతులకు సాగునీరు అందించటంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని తెలుపుతూ రైతులకు తక్షణమే సాగునీరు అందించే ఏర్పాట్లు చెయ్యాలని ఆయన సబ్ కలెక్టరును కోరారు. ఈ సందర్భంగా మాధవనాయుడు మాట్లాడుతూ నియోజకవర్గ చరిత్రలో అభివృద్ధిని వదిలేసి ప్రజల పీకలు నొక్కిన చరిత్ర హీనుడు ఎమ్మెల్యే అని అమ్ముకోవడం, దోచుకోవడం, దాచుకోవడం తప్ప నియోజకవర్గ ప్రజల సమస్యలు, అభివృద్ధి అతనికి పట్టదని విమర్శించారు. ముదునూరి అధికారాన్ని అడ్డం పెట్టుకుని నాలుగేళ్లలో కోట్ల రూపాయలు సంపాదించారని ఆ అవినీతి సొమ్ముతో బినామీ పేర్లమీద పెద్దఎత్తున ఆస్తులు కొనుగోలు చేశారని పక్క నియోజకవర్గం నుంచి వచ్చిన ముదునూరి నియోజకవర్గంలో అభివృద్ధి జరగకుండా అడుగడుగునా అడ్డుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. ఎంపీ రఘురామకృష్ణంరాజు అభివృద్ధి పనుల నిమిత్తం పలు గ్రామాలకు నిధులు మంజూరు చేసినా ఆ పనులు జరగకుండా అధికారు పై ఒత్తిడి తెస్తున్నారన్నారని ఎం.పీ నిధులపై ముదునూరి పెత్తనం ఏమిటని మండిపడ్డారు. ఎమ్మెల్యే అభివృద్ధి చేయ్యడు ఎంపి చేస్తానంటే అడ్డం పడుతున్నారని నియోజకవర్గంలో గ్రామాలకు ఎం.పీని అడిగి మరిన్ని నిధులు తెస్తాం దమ్ముంటే అడ్డుకోవాలని బండారు సవాల్ విసిరారు. జిల్లా కేంద్రాన్ని అమ్ముకుని చీఫ్ విప్ పదవి నజరానాగా పొందారని, మెడికల్ కళాశాలను సొంత ఊరికి తరలించారని, జెడ్పీ చైర్మన్ పదవి మనకే వస్తుందని డబ్బు ఖర్చు పెట్టించి మొండి చెయ్యి చూపారని ఎమ్మెల్యే విప్ పదవి నజరానా పొందకుండా వుంటే జిల్లా కేంద్రం, మెడికల్ కాలేజీ, జెడ్పీ చైర్మన్ నియోజకవర్గానికి వచ్చేవని అన్నారు. ప్రజలకు స్వచమైన త్రాగునీరు అందించలేని స్థితిలో ఎమ్మెల్యే వున్నారని వ్యవసాయంలో ముందంజలో వుండే ఈప్రాంతంలో రైతులకు సాగునీరు అందించలేక క్రాప్ హాలిడే ప్రకటిస్తే ఎమ్మెల్యేగా ఉండి ఏమి ఉపయోగమని ప్రశ్నించారు. ప్రసాదరాజు చీఫ్ విప్ పదవి శాశ్వతమనే భ్రమలో ఉన్నారని ఆరునెలల తరువాత మీరు సామాన్య వ్యక్తి అన్న విషయం గుర్తు తెచ్చుకోవాలని ఇప్పటికైనా భ్రమలు వీడి ప్రజా సమస్యలపై, ప్రాంత అభివృద్ధిపై దృష్టి పెడితే ఆరునెలల తరువాత ప్రజలు గౌరవమైనా ఇస్తారని లేనిపక్షంలో ప్రజల దృష్టిలో చరిత్ర హీనులుగా మిగిలిపోతారని మాధవనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పార్టీ నాయకులు మాధవనాయుడు అనుచరులు పాల్గొన్నారు.

## మహిళా కమిషనా?... వైసీపీ కమిషనా?: డాక్టర్ రాజ్యలక్ష్మి



నరసాపురం జూలై 9 (ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్రంలో ముఖ్యమంత్రి భార్య భారతీరెడ్డి మాత్రమే మహిళా? మిగిలిన వారు మహిళలు కాదా అని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మను ప్రశ్నించారు. ఆదివారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళా కమిషన్ అంటే మహిళల పరిరక్షణకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా అన్యాయం జరిగిన మహిళలకు అండగా నిలవాలని పార్టీలకు, రాజకీయాలకు, కుల, మతాలకతీతంగా ఉద్దేశించబడిందని అటువంటి కమిషన్ ను నేడు వాసిరెడ్డి పద్మ రాజకీయ కమిషన్ గా, వైసిపి కమిషన్ గా మార్చడం దురదృష్టకరమని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. భారతిరెడ్డిని ఎవరో ఏదో అన్నారని సదస్సులు పెడితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సోషల్ మీడియా బాధిత మహిళలు ఎంతోమంది ఉన్నారని వారికోసం ఎన్ని సదస్సులు పెట్టాలని ఆమె ప్రశ్నించారు. గత నాలుగున్నర ఏళ్ళ కాలంలో రాష్ట్రంలో మహిళలపై 52,587 నేరాలు జరిగాయని, 2021 లో 223 మంది ఎస్సీ, ఎస్టీ మహిళలపై అత్యాచారాలు జరిగాయని రాష్ట్రంలో రోజుకు సగటున 49 మంది మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ఇవేమీ మహిళా కమిషన్ చైర్పర్సన్ కు కనిపించడం లేదా అని ఆమె మండిపడ్డారు. రాష్ట్రంలోని శాంతి భద్రతలపై పార్లమెంటులో చర్చ జరిగిందంటే వైసిపి ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని ఉన్నారు. జాతీయ నేరాల పట్టిక నివేదిక ప్రకారం భౌతిక దాడులలో మన రాష్ట్రం మొదటి స్థానంలో, లైంగిక దాడుల్లో 2 వ స్థానంలో ఉందని ఇప్పుడు కావల్సింది సదస్సులు, సమావేశాలు కాదని బాధిత మహిళలకు న్యాయం జరగాలని నిందితులకు కఠిన శిక్షలు పడాలని వాసిరెడ్డి పద్మ వీటిపై దృష్టిపెడితే మహిళా కమిషన్ కు న్యాయం చేసినవారవుతారని ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి హితవు పలికారు. ఈ సమావేశంలో నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు తిరుమాని శశిదేవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు కొలచన శ్రీ పద్మ, మాజీ ఎంపీటీసీ కనకదుర్గ, మహిళా కమిటీ సభ్యులు బోరా చిన్నాయమ్మ, బస్వాని నాగమణి, తాయారు, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## 150 మంది గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారంతో కూడిన అన్నదానం



సత్తెనపల్లి ప్రజాపాలన :హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబా సేవా సమాజం సహకారంతో 150 మంది గర్భిణీ స్త్రీలకు అన్నదానం నిర్వహించారుప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా ఈరోజు గర్భిణీ స్త్రీలు అందరూ స్థానికంగా ఉన్న యుపిహెచ్సి లకు మరియు గవర్నమెంట్ హాస్పటల్ కి నెలకొకసారి హెల్త్ చెక్ చేయించుకోవడానికి వస్తారు అలాంటి వారికి అన్నదానం చేస్తే బాగుంటుందని హెల్త్ విజిటర్ ప్రేమ్ కుమారి అభ్యర్థన మేరకు అన్నదానం నిర్వహిస్తామని తెలియజేశారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ మేము అడగ్గానే స్పందించి అన్నదానం కి సహకరించిన శ్రీ సాయిబాబా సేవా సమాజం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. షిరిడి సాయిబాబా గుడి అధ్యక్షులు చల్లారతయ్య మాట్లాడుతూ మా ఆలయంలో నిత్య అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామని దాన్లో భాగంగా కొత్త రామకృష్ణ అభ్యర్థన మేరకు ప్రతి నెలలో ఒకరోజు గర్భిణీ స్త్రీలకు కేటాయించామని తెలియజేశారుహెల్త్ విజిటర్ ప్రేమ్ కుమారి మాట్లాడుతూ ప్రతి నెల పదో తారీకు గర్భిణీ స్త్రీలకు అన్ని యూపీహెచ్ఎస్సిలో టెస్టులు చేసి మందులు ఇస్తుంటారు కావున గర్భిణీ స్త్రీలు సరైన సమయంలో భోజనం చేయడానికి ఇబ్బంది పడుతుంటారు అది గమనించిన మేము హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ అడగ్గా వారు ప్రతినెల భోజనం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు దానిలో భాగంగా షిరిడి సాయిబాబా సేవా సమాజం వారి సహకారంతో ప్రతినెల గర్భిణీ స్త్రీలకు భోజనం అందించడం ఎంతో మంచి కార్యక్రమాన్ని వర్ణించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ విజిటర్ ప్రేమ్ కుమారి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ, యు పి హెచ్ ఎస్ సి డాక్టర్లు డాక్టర్ ధర్మ, స్టాఫ్ నర్సులు, సాయిబాబా గుడి ట్రెజరర్ వెలనాటి వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ గడ్డం శంకర్రావు, పెద్దింటి నాగేశ్వరరావు, కనుమరులపూడి సుబ్బారావు మొదలగు వారు పాల్గొన్నారు

## అంచులవారి పాలెం గ్రామం లో ఇంటి ఇంటికి జనసేన కార్యక్రమం



రాజుపాలెం జులై పజాపాలన రాజుపాలెం మండలం అంచులవారి పాలెం గ్రామంలో ఆదివారం ఇంటి ఇంటికి జనసేన కార్యక్రమాన్ని సత్తెనపల్లి నియోజకవర్గం నాయుకులు బొర్రా వెంకట అప్పారావు గారు నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియచేస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట అప్పారావు గారు మాట్లాడుతూ నియోజక వర్గం లో మంత్రి అంబటి ఎక్కడ కూడా ఒక్క అభివృద్ధి పని కూడా చెయ్యలేదు అన్నారు. అంచులవారి పాలెం గ్రామం లో ఎస్ సి కాలనీ లో మురికి కాల్వలు అసలు బాలేదని బీసీ కాలనీ లో వీధి దీపాలు కూడా లెవ్వని స్థానికులు అప్పారావు గారికి తెలిపారు. స్థానిక సమస్యలు పట్టించు కోకుండా అంబటి జనసేన నేతలను తిట్టే పని పెట్టుకున్నారన్నారు. నియోజక వర్గం లో ప్రజలు ఎప్పుడు ఎన్నికలు జరిగిన మంత్రి అంబటి నీ ఇంటి కీ పంపేదుకు సిద్ధం గా ఉన్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా జనసేన పార్టీ నీ గెలిపించాలనీ ప్రజానీకానికి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివ రావు, సత్తెనపల్లి ఎడో వార్డ్ కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, రాజుపాలెం మండల అధ్యక్షులు తోట నర్సయ్య, నకరికల్లు మండలం కన్వీనర్ లక్ష్మి శ్రీనివాస్, ముప్పాళ్ల సిరిగిరి పవన్ కుమార్, సత్తెనపల్లి నాదెండ్ల నాగేశ్వరావు, ప్రోగ్రాం కమిటీ ఇంచార్జ్ బత్తుల కేశవ, అనుపాలెం గ్రామం అధ్యక్షులు తోట లక్ష్మి నారాయణ, అనుపాలెం ఉప అధ్యక్షులు ఏ, కోటి, తోట శివ, మండల సెక్రెట్రి పసుపులేటి వెంకటేశ్వర్లు, బత్తుల హనుమంతు రావు, తోట నాగేశ్వరావు, అంచుల శ్రీనివాస్ రావు, మండల కార్యదర్శి గలభ నాగేశ్వరావు, అంచుల శేషగిరిరావు, కడియం సాంబయ్య, రుసుము శ్రీనివాస్ రావు, పలువురు గ్రామ జనసేన పార్టీ నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సాయిరాం నిర్లక్ష్యం వల్ల నా బిడ్డ చనిపోయాడు న్యాయం చేయండి





పల్నాడు జిల్లా. జూలై 10 నరసరావుపేట (ప్రజా పాలన ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాధిత మహిళల రోదన అర్థం చేసుకున్నాడు సహాయం చేస్తున్నాడు కానీ పల్నాడు జిల్లాలో ఉన్న మెడికల్ ఆఫీసర్ శోభారాణి మాత్రం అవన్నీ నాకు సంబంధం లేదంటూ ఓ బాధితురాలని ఇబ్బందికి గురి చేస్తుంది అక్టోబర్ 4న సమీర్ పర్వీన్ తన కుమారుడు సుభాని(10) నీ తీసుకొని నరసరావుపేట పట్టణంలోని సాయి నిహారిక హాస్పిటల్ లో డాక్టర్ బొల్లు సాయిరాం వద్ద జ్వరం వచ్చిందని వైద్య సాయం కోసం సంప్రదించింది అతనిచ్చిన మందులు వల్ల డ్రగ్ రియాక్షన్ జరిగి తన బిడ్డ చనిపోయాడని ఈ విషయంపై డాక్టర్ సాయిరాం నిర్లక్ష్య వ్యవహారంపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా స్పందించిన కలెక్టర్ డిఎంహెచ్ఓ శోభారాణి అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేశారు అప్పటినుండి ఇప్పటివరకు పలుమార్లు డిఎంహెచ్వో శోభారాణిని న్యాయం కోసం సంప్రదించగా ఆమె డాక్టర్ సాయిరాం నీ సంరక్షించి కేసును నీరుగార్చే విధంగా నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరించిందని బాధితురాలు వాపోతోంది, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని కలవగా సహాయం అందించారు అని అదేవిధంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కూడా సహాయం చేశారని బాధితురాలు తెలిపింది, కానీ డాక్టర్ సాయిరాం పై విచారణ జరిపి అతన్ని అరెస్ట్ చేసి హాస్పటల్ అనుమతి రద్దు చేయవలసిన డిఎంహెచ్వో శోభారాణి మాత్రం తనకు న్యాయం చేయకుండా డాక్టర్ సాయిరాం ని కాపాడే విధంగా వ్యవహరిస్తుందని బాధితురాలు కన్నీరు మున్నీరుగా విలపించుతుంది, హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్లో వైద్యం చేయించినప్పటికీ తన బిడ్డ ప్రాణాలు కాపాడుకోలేకపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## మహసత్యగ్రహ దీక్షను జయప్రదం చేయండి : కరాలపాటి జాని

దాచేపల్లి ప్రజాపాలన న్యూస్ :పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం లోని దాచేపల్లి నగర పంచాయతీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ గిడుగు రుద్రరాజు గారి నాయకత్వంలో ఈ నెల 12వ తారీఖున బుధవారం ఉదయం పదిగంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద జరిగే మహా సత్యాగ్రహ దీక్షలో గురజాల నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అత్యధికంగా పాల్గొని మహాసత్యాగ్రహ దీక్ష ను జయప్రదం చేయవలసిందిగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ పిలుపునిచ్చారు

## వైసిపి నేతలపై జిల్లా వ్యాప్తంగా కేసులు పెట్టాలి



సత్తెనపల్లి ప్రజాపాలన :జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారి మీద మరియు వారి కుటుంబ సభ్యుల మీద ఈ మధ్యకాలంలో వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన కొంతమంది కార్యకర్తలు సోషల్ మీడియాలో చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై ఈరోజు జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పోలీస్ స్టేషన్ వెళ్లి కేసులు పెట్టాలని జిల్లా అధ్యక్షులు శ్రీ గాదె వెంకటేశ్వరరావు గారు నిర్ణయించిన మీదట... ఈరోజు సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్కు వెళ్లి పట్టణ సిఐ అయిన శోభన్ బాబు గారికి కంప్లైంట్ ను చేయడం జరిగినది... ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి తిరుమల శెట్టి మల్లేశ్వరి, సోమిశెట్టి సుబ్రహ్మణ్యం, రాజుపాలెం మండలం ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటస్వామి, అంచులు అనేష్, శులం రాజ్యలక్ష్మి సిరిగిరి మణికంఠ, కేదారి రమేష్,బత్తిన సుబ్బారావు, రామాంజనేయులు, అంకాల డేవిడ్, తిరుమల శెట్టి సాంబశివరావు,ఎలిశెట్టి రాంగోపాల్ ,కుడితిరి సిసింద్రీ, పాపిశెట్టి రవికుమార్, పోతంశెట్టి వెంకటేష్, సాగర్.

## అవినీతి,అక్రమాలకు పాల్పడుతున్న గాయత్రి ఐ.టి.ఐ కళాశాలపై చర్యలు తీసుకోవాలి



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : ఆదోని పట్టణంలోని గత ఆరు సంవత్సరాల నుండి పేరుకు మాత్రమే కొనసాగుతున్న ప్రైవేట్ గాయత్రి ఐ టి ఐ కళాశాల పై చర్యలు తీసుకోవాలని రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్(ఆర్ పి ఎస్ ఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్,జిల్లా కార్యదర్శి బాలు సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ గారికి వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ కనీసం కరెంటు సప్లై లేకుండా,ప్రాక్టికల్ మిషన్లు లేకుండా పాఠాలు చెప్పకుండా నడుపుతున్నారని,ప్రభుత్వం నుంచి విద్యార్థులకు అందిస్తున్న విద్యా దీవెన డబ్బులతో పాటు దీనికి రెండు రెట్లు అధికంగా వసూలు చేస్తున్నారు,ఎగ్జామ్స్ ఫీజు,సెంటర్ ఫీజు,హాజరు శాతం ఫీజుల పేరుతో నిలువుదోపిడి చేస్తున్న ప్రభుత్వ టెక్నికల్ కోర్సుల విద్య అధికారులు ఈ కళాశాల పై చర్యలు తీసుకోవడం లేదు. కళాశాలలో ఒక ఉపాధ్యాయుడిని కూడా నియమించకుండా రెండు సంవత్సరాల కోర్సుకు గాను 50 వేల నుండి 60 వేల వరకు వసూలు చేస్తున్నారు.కావున ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న గాయత్రి ఐ టి ఐ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామన్న,నాగేష్, చిగిలి నవీన్, యువరాజ్,బసవ తదితరులు పాల్గొన్నారు.

### బెజవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి వాసవి సేవాదళ్ మహిళా కమిటీ వారిచే పట్టు వస్త్రాలు సారే సమర్పణ



కారంపూడి.జులై10..ప్రజాపాలన.. ప్రతినిధి... వాసవి సేవాదళ్ మహిళా కమిటీ వారిచే ఆషాడ మాసం సందర్భంగా బెజవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి మల్లికార్జున స్వామి వారికి పట్టు వస్త్రాలు సారే ను వాసవి సేవాదళ్ మహిళా కమిటీ మరియు 25 మంది మహిళా సభ్యులందరూ కలిసి అమ్మవారికి సారే ను మల్లికార్జున స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఆశీస్సులు పొందారు ఈ సారే సమర్పణ కార్యక్రమంలో వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు భవిరిశెట్టి రామారావు వాసవి సేవాదళ్ మహిళా కమిటీ అధ్యక్షురాలు గుండా నాగమల్లేశ్వరి ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత కన్వీనర్ భవిరిశెట్టి సీతామహాలక్ష్మి మరియు 25 మంది సేవాదళ్ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్



జగ్గయ్యపేట జూలై 10 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలో 371 రోజులుగా మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగో పాల్ తాతయ్య అధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ను కొనసాగిస్తున్నారు.సోమవారం, బండిపాలెం గ్రామ వా స్తవ్యులు కృష్ణ మిల్క్ యూనియన్ మాజీ డైరెక్టర్ కా సరగడ్డ గురవయ్య పేరున వారి కుటుంబ సభ్యుల వితరణతో అన్నా క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారుఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం సాయి ప్రసాద్,మేక వెంకటేశ్వర్లు, యలమంచిలి రఘువు, మై నేని రాధాకృష్ణ, ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కా ర్యక్రమంలో జి. నరేంద్ర కుమార్, పొట్లూరి వెంకటేశ్వ రరావు, , గౌస్, మరియు నాగుల్ మీర, మహంకాళి సుధాకర్, సైదా, సుబ్బు తదితరులు పాల్గొన్నారు

## హాస్పటల్‌లో బదిలీలో వెళ్లిన డాక్టర్ల స్థానంలో డాక్టర్లను నియమించాలి: సి పి ఐ(యం ల్) న్యూ డెమోక్రసీ

### సిపిఐ (యంల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు




నందికొట్కూరు ప్రజాపాలన ప్రతినిధి:నంద్యాల జిల్లా నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు గత నెలలో బదిలీలో డాక్టర్లు ఇతర ప్రాంతాలకు వెళ్లడం వలన నియోజకవర్గంలో ఉన్న గర్భిణీ స్త్రీలు అనారోగ్యానికి గురైనటువంటి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు హాస్పిటల్లో ఉన్న ఆపరేషన్ మిషన్ ఎక్రే గుండె ఈసీ తదితర పరికరాలు ఉన్నప్పటికీ పనిచేయడం లేదు ఈ మధ్యకాలంలో రెండవ న్యూ హాస్పిటల్ కోట్ల రూపాయల ఖర్చుపెట్టి ప్రారంభించారు కానీ హాస్పిటల్ కు తగ్గట్టు డాక్టర్లు లేకపోగా ప్రతి చిన్న వ్యాధులకు అంబులెన్స్ ద్వారా కర్నూలుకు తరలించారు రాత్రి వేళలో డాక్టర్లు లేకపోగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు ప్రస్తుతం గర్భిణీ స్త్రీలకు నర్సుల ద్వారా డెలివరీలు చేయగా పుట్టిన పిల్లలకు ఐసి మిషన్లు లేనందున కర్నూలుకి తీసుకుపోయే సమయంలో మధ్యలోనే పసిపిల్లలు ప్రాణాలు పోయే ఘటనలు ఉన్నాయి అందుకని ప్రభుత్వ పై అధికారులు స్పందించి హాస్పటల్ సమస్యలను పరిష్కరించి డాక్టర్ల నియమించాలని సోమవారం హాస్పటల్ ముందు భాగంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ నాయకురాలు షేక్. చురిబీ అధ్యక్షతన రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు దీక్షలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఐ టీ స్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.మజీద్ మియా, పి డి ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.మద్రిస్వామి, ఐ ఎఫ్ టీ యు నాయకులు కె.సురేష్,పి.రోజమ్మ గారికి పూల మాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులు పి.లాజరస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యం కొరకు కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించి ప్రజలకు సేవలు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుంటే గత మూడు నెలల క్రితం ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో కొత్తగా హాస్పిటల్ ప్రారంభించి నియోజవర్గ ప్రజలు అందుబాటులో వైద్యం ఉందని ఆనందించే తరుణంలో హాస్పటల్లో డాక్టర్లు లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు బి లక్ష్మీదేవి కె రాధమ్మ ఎస్ కవిత తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్స్:- డాక్టర్ల బదిలీల స్థానంలో డాక్టర్లను నియమించాలి.చిన్నపిల్లల డాక్టర్ను నియమించి పుట్టిన పిల్లలకు అన్ని రకాల ఐ.సి మిషన్ ఏర్పాటు చేయాలి.గర్భిణీ స్త్రీలకు స్త్రీ వ్యాధి నిపుణుల డాక్టర్ ను నియమించి స్కానింగ్ రోజు చేయాలి. ఆపరేషన్,ఎక్రే,గుండె, ఈ.సీ మిషన్ పనిలో పెట్టాలి.రాత్రి వేళలో డాక్టర్లు ఉండాలి,శానిటేషన్ సిబ్బందిని పెంచాలి.30 పడకల హాస్పిటల్ ను 100 పడకల హాస్పిటల్ గా నియమించాలి.

## మాజీ మంత్రి మరియు మాజీ పీసీసీ అధ్యక్షులు రఘువీరా రెడ్డి ని కలిసిన అట్లూరి విజయ్ కుమార్



పల్నాడు జిల్లా వినుకొండ. జూలై 10 ( ప్రజా పాలన ప్రతినిధి): అనంతపురం జిల్లా నేలకంఠాపురంలో మాజీ మంత్రివర్యులు మరియు మాజీ పీసీసీ అధ్యక్షులు సీనియర్ రాజకీయ దురందరుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డి ని తన స్వగృహం నందు అట్లూరి విజయ్ కుమార్ అనుచరులతో కలసి దుశ్యాలువతో సత్కరించారు. సోమవారం అనంతపురంలో ఈ కార్యక్రమం నిర్వహించారు . అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ లో వ్యవహారాలను చర్చించారు అలాగే కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్లో బలోపేతం చేయటానికి ఎలాంటి మార్గాలతో ముందుకెళ్లాలని అనే అంశాలపై చర్చించడం జరిగింది. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ యొక్క వ్యూహాలకు ఎలాంటి పదును పెట్టాలి, ప్రస్తుత పాలకులు చేస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎండ కట్టే విధంగా ముందుకెళ్లాలని చర్చించారు అలాగే ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికలలో నేషనల్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రఘువీరా రెడ్డి కి కీలక బాధ్యతలు అప్పగించారు మరి ఆయనకి అప్పచెప్పినటువంటి బాధ్యతను విజయవంతంగా పూర్తి చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతగానో కృషి చేసి విజయ దందా మోగించారు, అదే సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అదే జోష్ తో ముందుకు వెళ్లాలని దానికి వెళ్లాలని ప్రస్తుత పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్దరాజు నాయకత్వంలో మరియు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఇచ్చిన స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఇక దేశంలో భారత జనతా పార్టీ నిరంకుశ పాలన స్వస్తిపలికి భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ నాయకత్వంలో జోడోయాత్ర ద్వారా దేశంలో దేశ ప్రజానీకాన్ని మేల్కొల్పి నిజమైన పాలన అందించాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులకు పిలుపునిచ్చారు ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త శ్రీ రాహుల్ గాంధీ అడుగుజాడల్లో నడవాలని హితోపలికారని అట్లూరి విజయ్ కుమార్ వినుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అన్నారు ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, యువజన భాగ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## అతివృష్టి - అనావృష్టి వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: ఏపీ రైతు సంఘం



నందికొట్కూర్ ప్రజాపాలన ప్రతినిధి:ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో అతివృష్టి, అనావృష్టి వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం అగ్రికల్చర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం ఏ ఏ ఓ. షేక్షావలికి గారికి.వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి బి రాజు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పంటల బీమా కాకుండా వాతావరణం వల్ల రైన్ ఫాల్స్ ను పరిగణీకి తీసుకొని పత్తి మొక్కజొన్న ఉల్లి మిరప తదితర పంటలు రైతులు నష్టపోయారని అన్నారు కేవలం మెట్ట ప్రాంత రైతులే నష్టపోయ ర నీ అన్నారు రైతులను మోసం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు. నకిలీ విత్తనాల వల్ల,అతివృష్టి అనావృష్టి వల్ల నష్టపోయిన రైతులకు పంట బీమా, ఇన్సూరెన్స్ ను రైతుల ఖాతాలో తక్షణమే జమ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2021- 2022 సంవత్సరానికి సంబంధించిన పంటల బీమా మెట్ట రైతులకు ఇప్పటివరకు ఇన్ పుట్ సబ్సిడీ రాలేదని అన్నారు. ఖరీఫ్ సీజన్ మొదలై నెల. 15 రోజులైనా రైతులకు రైతు భరోసా కేంద్రాలలో విత్తనాలు అందుబాటులో లేవన్నారు. జగన్ ప్రభుత్వం ఆర్ బీ కే సెంటర్ల నందు విత్తనం నుండి ధాన్యం కొనుగోలు చేసే వరకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అయితే ఆర్.బి.కె సెంటర్స్ నందు నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగుల మందులు సప్లై లేదన్నారు.తక్షణమే వ్యవసాయ అధికారులు జోక్యం చేసుకొని విత్తనాల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. అదేవిధంగా జీరో వడ్డీ కింద లక్ష రూపాయల వరకు మాత్రమే బ్యాంకులకు ఇస్తున్నారని దానిని రెండు లక్షల వరకు ఇవ్వాలని, అదేవిధంగా పావలా వడ్డీ కింద 2 లక్షల రూపాయలు ఇస్తున్నారని అయితే పెట్టుబడులు, పెరిగిన ధరలకు అనుగుణంగా 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే వీటిని అమలు చేయకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్ బి కే సెంటర్లో నందు అగ్రికల్చర్ కార్యాలయం ముందర ఆందోళన కార్యక్రమాలను చేపడతాడని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పూజారి రామిరెడ్డి ,. వేణుగోపాలపోలీసు రంగస్వామి, చందమాల నాగన్న ,పిక్కిలి మాధవ నాయుడు, జంగాల శివ,కుమ్మరి రాము,నరసింహులు, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ వనిత వారిచే శ్రీ పోలేరమ్మ అమ్మవారికి సారే సమర్పణ



కారంపూడి..జులై10..ప్రజాపాలన.. ప్రతినిధి... పట్టణము లో నీ దాచేపల్లి రోడ్ లో గల శ్రీ పోలేరమ్మ అమ్మవారికి శ్రీ పాతపాటేశ్వరమ్మ అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా సారెను సమర్పించారు ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్షురాలు కరాలపాటి శ్రావణి ప్రధాన కార్యదర్శి కొత్త శశివదన ట్రెజరర్ కలవల దివ్య భవాని తదితర వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష క్యాంపులలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు జూలై 10 ప్రజా పాలన ప్రతినిధి: మండ ల పరిధిలోని గుడిమెట్ల తోటరాళ్లపాడు గ్రామాల్లో జ గనన్న సురక్ష క్యాంపులను ఏర్పాటు చేశారు ఈ కా ర్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మొం డితోక జగన్ మోహన్ రావు పాల్గొని అర్జీదారులకు మంజూరైన సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూసచివాలయాల వద్ద మండ ల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్ర త్యేక క్యాంపులలో అందే వినతులను అత్యంత వే గంగా పరిష్కరించే ఉద్దేశంతో సురక్ష అమలు చేస్తు న్నామన్నారు గతంలోఏ పని కావాలన్నా ప్రభుత్వ కా ర్యాలయాలచుట్టూ, ప్రభుత్వ అధికారుల చుట్టూ, జ న్మభూ మి కమిటీల చుట్టూ తిరిగి లంచాలు ఇచ్చుకు నే ప రిస్థితి ఉండేదన్నారు. ఈనాలుగేళ్లలో పరిస్థితిని పూర్తిగా మార్చేశామన్నారుఎక్కడా ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేకుండా, వివక్ష కు తావు లేకుండా పారదర్శక పౌరసేవలు అందించ డం వైయస్ జగనన్న ప్రభుత్వంలోనే ప్రారంభమైంద న్నారుదేశ చరిత్రలో ఎక్కడా, ఎప్పుడూ చూడని వి ధంగా పేదల పట్ల ఇంతగా ప్రేమ చూపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్రావు



నందిగామ జూలై 10 ప్రజా పాలన ప్రతినిధి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం నందిగామ ఆర్డీవో కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డిఓ రవీందర్రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 8 అర్జీలు వచ్చినవ న్నారు వాటిలోరెవిన్యూ డిపార్ట్మెంట్ -4పోలీస్ డి పా ర్ట్మెంట్ -1సివిల్ సప్లైస్1విద్యుత్ శాఖ1ఇరిగేషన్ శాఖ1అని తెలిపారు.

## చంద్రబాబు ప్రకటించనున్న మేనిఫెస్టోతో వైసిపి బంగాళాఖాతంలో కలవడం ఖాయం :మాజీ ఎమ్మెల్యే సౌమ్య



నందిగామ జూలై 10 ప్రజాపాలన ప్రతినిధి తెలు గుదే శం పార్టీ చేపట్టిన భవిష్యత్తు గ్యారెంటీ పథకంలో భా గంగా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాజీ మం త్రి దేవినేని ఉమా ఆధ్వర్యంలో బస్సు యాత్రను ప్రా రంభించారు ఈ కార్యక్రమంలో భాగంగా వారు మా ట్లాడుతూదసరాకు చంద్రబాబు ప్రకటించనున్న మే నిఫెస్టోతో వైసిపి బంగాళాఖాతంలో కలవడం ఖాయంఅని జోస్యం పలికారుసమాజానికి పట్టెడు అన్నం పె ట్టే రైతు ఆరు గాలం కష్టించిన పండించిన పంట అ మ్ముకోలేక దళారీల భారిన పడి మోసపోతున్నాడ న్నారుఅందుకే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రా గానే ప్రతీ రైతుకు ప్రతి సంవత్సరం రూ.20,000 అం దిస్తామన్నారునిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యో గాలు కల్పన. నెలకు 3000 చొప్పున నిరుద్యోగ భృ తి అందిస్తామనితెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు విరివిగా పాల్గొన్నారు



## వార్ 2, సలార్ 2 పూర్తి అయ్యాకే 'ఎన్టీఆర్ 31'




ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది ? అంటూ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. మరోపక్క ఈ సినిమా గురించి ఏదొక రూమర్ వినిపిస్తూనే ఉంది. తాజాగా మరో కొత్త రూమర్ వైరల్ అవుతుంది. నిజానికి తారక్ – ప్రశాంత్ నీల్ సినిమా 2024లో ప్రారంభం కావాల్సి ఉంది. ఇప్పుడు మరింత ఆలస్యమవుతోందని తెలుస్తోంది. అందుకే ప్రశాంత్ నీల్ సలార్ 2 పైనే దృష్టి పెట్టనున్నాడు. అలాగే ఎన్టీఆర్ వార్ 2 కి డేట్స్ కేటాయించనున్నాడు. మొత్తానికి వార్ 2, సలార్ 2 పూర్తి అయ్యాకే ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ సినిమా స్టార్ట్ కానుంది. ఇక ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ కోసం ఒక పవర్ ఫుల్ స్క్రిప్టు రాశారట. ఇండియా – పాక్ బోర్డర్ నేపథ్యంలో సాగే అడ్వెంచర్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ సరసన బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకోణె నటించబోతుందని వార్తలు వస్తున్నాయి.

## గేమ్ ఛేంజర్లో మహేశ్... ఏం ఉన్నాడ్రా బాబు!




టాలీవుడ్ మోస్ట్ హ్యాండసమ్ హీరోల్లో సూపర్ స్టార్ మహేశ్ బాబు ఒకరు. హాలీవుడ్ హీరోల స్టైల్లో ఆయన లుక్కు దేశ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. మిల్క్ బాయ్గా అమ్మాయిల్లో స్పెషల్ క్రేజ్ దక్కించుకున్న ఆయన.. ఎప్పటికప్పుడు తన లుక్స్ను ఛేంజ్ చేస్తూ ఫ్యాన్స్ను మెస్మరైజ్ చేస్తుంటారు. సినిమాకు సినిమాకు తన స్టైల్ను మారుస్తుంటారు. వాటికి సంబంధించిన ఫొటోలను సోషల్మీడియాలో షేర్ చేసి అభిమానులను సర్ప్రైజ్ చేస్తుంటారు. తాజాగా మరోసారి తన ట్రాన్స్ఫర్మేషన్స్ లుక్స్తో కనిపించి ఆకట్టుకున్నారు. ప్రస్తుతం మహేశ్–దర్శకుడు త్రివిక్రమ్తో కలిసి గుంటూరు కారం సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ చిత్రం కోసం ఆయన గెటప్ను మార్చేశారు. ఇక ఈ సినిమా తర్వాత ఆయన దర్శకధీరుడు రాజమౌళితో కలిసి ఓ భారీ బడ్జెట్ సినిమా చేస్తున్నారు. అడ్వెంచర్ నేపథ్యంలో హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కనున్న ఈ సినిమా కోసం ఇప్పటి నుంచే లుక్స్ ఛేంజ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే మరింత ఫిట్గా తయారేందుకు జిమ్లో వర్కౌట్లు చేస్తున్నారు. అలా జక్కన్న సినిమా కోసం స్లో స్లోగా కొత్త లుక్లోకి మారబోతున్నారు. అయితే మహేశ్ ఎంత అందంగా ఉంటాడో అంతే అందమైన మనసు కూడా. ఆయన ఓ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది చిన్నారులకు గుండె సంబంధిత ఆపరేషన్లు చేయించి.. వారి కుటుంబాల్లో ఆనందం నింపుతున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఆయన తన సేవా కార్యక్రమాల కోసం.. ఓ వెబ్ సైట్ కూడా ప్రారంభించాడు. తాజాగా ఆయన హీల్–ఎ–చైల్డ్ కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ హీల్–ఎ–చైల్డ్ సంస్థ ఎంతో మంది అనారోగ్య పిల్లలకు మరో జన్మను ఇస్తోంది. ఈ సంస్థకు మహేశ్ బాబే బ్రాండ్ అంబాసిడర్గా ఉన్నారు. తాజాగా ఈ హీల్–ఎ–చైల్డ్ సంస్థ గేమ్ ఛేంజర్ 2023 పేరుతో ఓ కార్యక్రమాన్ని నిర్వహించింది. దీనికి మహేశ్ బాబు తన భార్య నమ్రత శిరోద్కర్ తో కలిసి చీఫ్ గెస్టా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్ బాబు నమ్రత ఫోటులు నెట్టింట వైరల్ గా మారాయి. దీంతో మరోసారి మహేశ్ బాబును అభిమానులతో పాటు పలువురు నెటిజన్లు అభినందిస్తున్నారు. సేవ అంటే మహేశ్ బాబు ఎప్పుడూ ముందు ఉంటాడు అంటూ కామెంట్స్ పెడుతున్నాడు. అలాగే ఆయన లుక్కు తెగ వైరల్ చేస్తున్నారు. లుక్ బాగుందని కామెంట్లు చేస్తున్నారు.

## ఆకట్టుకుంటున్న షారుఖ్ ఖాన్ "జవాన్" ప్రివ్యూ!




బాలీవుడ్ బాద్షా షారూఖ్ ఖాన్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వం లో షారుఖ్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన జవాన్ చిత్రం సెప్టెంబర్ 7, 2023న ప్రపంచవ్యాప్తంగా థియేటర్ల లో రిలీజ్ కానుంది. దానికి ముందు, మేకర్స్ ప్రీవ్యూను విడుదల చేశారు. ప్రీవ్యూ చాలా అద్భుతంగా ఉంది మరియు ఈ చిత్రంలో ప్రేక్షకులను వారి సీట్ల అంచున ఉంచే హై–ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు ఉంటాయని ధృవీకరించబడింది. సినిమా గురించి పెద్దగా రివీల్ చేయని రీతిలో గ్లింప్స్ కట్ చేయడంలో మేకర్స్ అద్భుతంగా పని చేశారు. షారుఖ్ ఖాన్ క్యారెక్టర్ మిస్టరీ గా, చాలా పవర్ ఫుల్ గా ఉంది. మెట్రో రైలు సీక్వెన్స్ సినిమాకు హైలైట్ కానుందని వీడియో ను చూస్తే తెలుస్తోంది. షారుఖ్ ఖాన్ లుక్ చిత్రంపై అంచనాలను పెంచింది. మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మరియు ప్రియమణి కీలక పాత్రలు పోషించిన ఈ యాక్షన్ థ్రిల్లర్లో లేడీ సూపర్ స్టార్ నయనతార మహిళా ప్రధాన పాత్ర పోషిస్తుంది. దీపికా పదుకొణె అతిథి పాత్రలో కనిపించనుంది. రెడ్ చిల్లీస్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై గౌరీ ఖాన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం హిందీ, తమిళం మరియు తెలుగు వెర్షన్‌లలో విడుదల కానుంది.

## అందరూ ఆ సినిమాపైనే పడ్డారు.. తమన్ అసహనం..!



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ ని తెరమీద చూసి చాలా కాలమే అవుతోంది. ఆయన చివరగా సర్కారు వారి పాట సినిమా తో 2022లో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ మూవీ పెద్దగా ఆకట్టుకోలేదు. దీంతో ఫ్యాన్స్ చాలా నిరాశ కు గురయ్యారు. దీంతో మహేష్ తదుపరి చిత్రం గుంటూరు కారం పైనే అందరూ ఆశలు పెట్టుకున్నారు. ఈ మూవీ కూడా షూటింగ్ నేపథ్యంలో ఆలస్యమౌతూ వస్తోంది. ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ సినిమా వచ్చే ఏడాది కి వాయిదా పడిపోయింది. అయితే ఈ మూవీ పై రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. త్రివిక్రమ్ అసలు ఈ మూవీ ని పట్టించుకోవడమే లేదు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరోవైపు హీరోయిన్ పూజా హెగ్డే ఈ మూవీ నుంచి తప్పుకుంది. అదే సమయం లో మ్యూజిక్ డైరెక్టర్ తమన్ కూడా మూవీ నుంచి తప్పుకున్నాడనే వార్తలు వచ్చాయి. అయితే అలా వార్తలు వచ్చిన సమయం లోనే తమన్ గట్టి కౌంటర్ ఇచ్చారు. తన ఆఫీసు వద్ద ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నానని ఎవరైనా కడుపు మంట తో బాధపడుతున్నవారు వచ్చి ఆ మజ్జిగ తాగాల ని వ్యంగ్యం ప్రదర్శించాడు. అప్పటికీ మంట తగ్గకపోతే అరటిపండ్లు తినండి అని సలహా ఇచ్చాడు. ఆ కౌంటర్ తో తమన్ ఈ మూవీ నుంచి తప్పుకోవడం లేదని తెలిసింది. కాగా తాజాగా మీడియా కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తమన్ గుంటూరు కారం మూవీ గురించి మాట్లాడాడు. అందరూ ఈ సినిమా పైనే పడ్డారు అని ఆయన అనడం విశేషం. తాము అంతా కలిసి పనిచేస్తున్నామని బయట ఈ మూవీ గురించి ఏవేవో మాట్లాడుకుంటున్నారని అవేవీ నిజం కాదు అని చెప్పారు. నిజంగా తనను ఈ మూవీ నుంచి తొలగించి ఉంటే ఆ విషయాన్ని నిర్మాతలే స్వయంగా ప్రకటించేవారని ఆయన అన్నారు. రెండేళ్ల నుంచి నాలుగేళ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న సినిమాలు చాలా ఉన్నాయని వాటన్నింటనీ వదిలేసి కేవలం గుంటూరు కారం పైనే పడ్డారు అని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ మూవీ కోసం అందరం బాగా కష్టపడుతున్నామని కచ్చితంగా ఈ మూవీ ప్రేక్షకుల కు నచ్చుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## 'డబుల్ ఇస్మార్ట్' మొదలైపోయింది




ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని – డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ మరోసారి ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్ 'డబుల్ ఇస్మార్ట్' కోసం జతకడుతున్న సంగతి తెలిసిందే. ఈరోజు ఈ సినిమా అధికారికంగా లాంచ్ అయింది. ఛార్మి క్లాప్ బోర్డ్ కొట్టగా.. హీరో రామ్ పై పూరి జగన్నాథ్ స్వయంగా యాక్షన్ చెప్పారు. "ఇస్మార్ట్ శంకర్ అలియాస్ డబుల్ ఇస్మార్ట్" అంటూ స్టైల్ గా మొదలైన ఈ సినిమా రెగ్యులర్ షూట్ జూలై 12 నుంచి స్టార్ట్ కానుంది. ఈ సినిమా మహా శివరాత్రి సందర్భంగా మార్చి 8, 2024న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం మరియు హిందీ భాషల్లో విడుదల కానుంది. పూరి జగన్నాథ్ మరియు ఛార్మి కౌర్ కలిసి పూరీ కనెక్ట్స్‌పై, విషు రెడ్డి సీఈవోగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇస్మార్ట్ శంకర్ రామ్ కెరీర్ లోనే అత్యధిక వసూళ్లు రాబట్టింది. మరి డబుల్ ఇస్మార్ట్ ఏ రేంజ్ లో సక్సెస్ అవుతుందో చూడాలి.

## బేబీ నుంచి ఇది ఎక్స్ పెక్ట్ చేయలేదే...!




రౌడీ హీరో విజయ్ దేవరకొండ తమ్ముడిగా ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టాడు ఆనంద్ దేవరకొండ. అయితే ఆనంద్ కెరీర్ మొదలు పెట్టినప్పటి నుంచి విభిన్న కథల ను ఎంచుకుంటూ ముందుకు దూసుకుపోతున్నాడు . కథలోను .. తన పాత్ర విషయం లోను కొత్తదనం ఉండేలా చూసుకుంటున్నాడు. అలా ఆయన చేసిన సినిమానే 'బేబి'. వైష్ణవి చైతన్య కథనాయికగా నటించిన ఈ సినిమా లో విరాజ్ అశ్విన్ కీలకమైన పాత్రను పోషించాడు. ఈ మూవీకి సాయిరాజేష్ నీలం దర్శకత్వం వహించాడు. ఇప్పటికే ఈ మూవీ టీజర్ విపరీతంగా ఆకట్టుకుంది. అంతేకాకుండా ఈ మూవీ లో పాటలు విపరీతంగా జనాల్లోకి వెళ్లిపోయాయి. విడుదలకు ముందే పాటలు హిట్ అయిపోయాయి. మూవీపై చాలా ఎక్కువ బజ్ కూడా క్రియేట్ అయ్యింది. ఇటీవల ట్రైలర్ విడుదల చేయగా అది కూడా విపరీతంగా ఆకట్టుకుంది. ఈ మూవీ ఇప్పుడు విడుదల కు రెడీ అయ్యింది. జులై 14న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ మూవీ ఇటీవల సెన్సార్ పూర్తి చేసుకుంది. కాగా సెన్సార్ సమయం లో మూవీ గురించి ఓ షాకింగ్ న్యూస్ బయటకు వచ్చింది. అదేంటో తెలుసా మూవీ లో డబల్ మీనింగ్ డైలాగులు చాలా ఎక్కువగా ఉన్నాయట. ఆ డైలాగులు వచ్చిన సమయం లో దానిని మ్యూట్ చేయాల ని సెన్సార్ మూవీ టీమ్ ని కోరడం విశేషం. అంతే కాదు కొన్ని విజువల్స్ ని కూడా కట్ చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఈ మూవీ పాటలు టీజర్ ట్రైలర్ చూసినప్పుడు చాలా పాజిటివ్ టాక్ వచ్చింది. ఓ మధ్యతరగతి యువడి ప్రేమ కథ గా అందరూ అనుకున్నారు. కానీ తాజాగా ఈ మూవీ సెన్సార్ అప్ డేట్ విన్న తర్వాత ఫ్యాన్స్ చాలా కంగారుపడుతున్నారట. మరి మూవీ విడుదలైన తర్వాత ప్రేక్షకుల రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి. ఇదిలా ఉండగా బేబి చిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్కేఎన్ నిర్మిస్తున్నారు. ఆనంద్ దేవరకొండ దీంతోపాటు గమ్ గమ్ గణేశా లో కూడా నటిస్తున్నాడు. బేబి జులై 14న థియేటర్లలో సందడి చేయనుంది.


### మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

**మీ వార్తకు మీరే యజమాని..!**

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.